https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక




**ముడిచమురు సరఫరాలో అంతరాయం**

ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు

పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం

02 లో.


సంపుటి: 13 | సంచిక: 275 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 20

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | శనివారం,జూన్ 13, 2026


## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

- విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్



న్యూఢిల్లీ,జూన్12(ప్రజా ప్రతిభ): రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు

మిగతా 2లో..

## తిరుగుబాటు ఎంపీల కొత్త ఎత్తుగడ

- తమదే అసలైన టిఎంసిగా వాదన
- స్పీకర్ ఓంబిర్లాను కలిసి వివరించేందకు సన్నద్ధం







న్యూఢిల్లీ,జూన్12(ప్రజా ప్రతిభ): తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన సంక్షోభం పతాక స్థాయికి చేరుతున్నాయి. తమదే అసలైన టిఎంసి అని తిరుగుబాటు దారులు ప్రకటించే సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో రగులుతున్న తిరుగుబాటు ఎంపీలు తమదే 'నిజమైన టీఎంసీ' పార్లమెంటరీ గ్రూప్ అని క్లెయిమ్ చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకోనున్నారు. ఈ విషయాన్ని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా ధృవీకరించారు.

మిగతా 2లో..

## పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

- రష్యాతో చమురు కొనుగోళ్లను సమర్థించిన జైశంకర్
- అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి



న్యూఢిల్లీ,జూన్12 (ప్రజా ప్రతిభ): పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా విమర్శలు గుప్పించారు. రష్యా చమురును కొనుగోలు చేయమని 2022లో అమెరికా భారత్‌ను అభ్యర్థించిందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ దిశగా రష్యా చమురు కొనుగోలు చేయాలని యూఎస్

మిగతా 2లో..

# సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

- ప్రాజెక్టు ఎన్‌ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ
- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప-పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణతో పాటు వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం
- ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి



హైదరాబాద్,జూన్12 (ప్రజా ప్రతిభ): గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్

మిగతా 2లో..

## సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

- నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు
- హరీష్ రావు లాగా అవినీతి తమకు తెలియదని ఖండన

సిద్ధిపేట,జూన్12(ప్రజా ప్రతిభ): సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే



హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా

మిగతా 2లో..

# పవన్‌కు తెలంగాణలో పూర్తి స్వేచ్ఛ ఉంది..

## కానీ ఏపీలో జగన్ సభలపై ఆంక్షలేంటి..?: సీఎం రేవంత్‌రెడ్డి

- బీజేపీపై రేవంత్‌రెడ్డి ఫైర్.. కిషన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు
- తెలంగాణలో పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్న సీఎం
- 'ఓటు చోరీ' నుంచి 'సీటు చోరీ'కి బీజేపీ చేరిందని ధ్వజం
- తెలంగాణ ప్రాజెక్టులకు కిషన్‌రెడ్డే అడ్డంకి అంటూ ఆరోపణలు
- హిట్లర్ నా ఆదర్శం కాదని స్పష్టీకరణ



హైదరాబాద్, జూన్ 12 (ప్రజా ప్రతిభ): తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చి పర్యటించడం, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఎన్నికల్లో పోటీ చేయడం ఆయన హక్కేనని పేర్కొన్నారు. అయితే శాంతి భద్రతల కారణాల వల్ల మాత్రమే ఒక సభకు అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమా వేశంలో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ, బీజేపీ నేతల వైఖరి, పవన్ కల్యాణ్ పర్యటనలు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యవహారశైలిపై ఘాటు విమర్శలు చేశారు.

**ఏపీలో జగన్ సభలకు అడ్డంకులు ఎందుకు..?**

పవన్ కల్యాణ్‌పై స్పందిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రశ్నలు లేవనెత్తారు. "తెలంగాణలో పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదో పవన్ చెప్పాలి. అక్కడ పలుమార్లు జగన్ కార్యక్రమాలను అడ్డుకున్నారు" అని వ్యాఖ్యానించారు.

అలాగే ప్రజా సమస్యలకు వ్యతిరేకంగా పవన్ చేసిన వ్యాఖ్యలకే తమ మంత్రులు రాజకీయంగా ప్రతిస్పందించారని స్పష్టం చేశారు.

**'ఓటు చోరీ' కాదు.. ఇప్పుడు 'సీటు చోరీ'**

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఆర్వోపై ఆరోపణలు..**

మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు లేకపోయినా నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని పేర్కొ న్నారు. ఈ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. "ఇప్పటివరకు బీజేపీ గాడ్సేను ఆదర్శంగా తీసుకుందని అనుకున్నాం. ఇప్పుడు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. అక్కడ ఎన్నికలు జరిగినా ఫలి తాలు ముందే నిర్ణయించినట్లే ఉంటాయి" అని విమర్శించారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కారణంగానే తెలంగాణకు రావాల్సిన అనేక ప్రాజెక్టులు, నిధులు నిలిచిపోయాయని సీఎం ఆరోపిం చారు.

**ప్రధాన ఆరోపణలు..**

- మెట్రో విస్తరణకు ఆటంకాలు సృష్టించారని విమర్శ.
- రీజినల్ రింగ్ రోడ్ సహా పలు కీలక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండటానికి కిషన్‌రెడ్డే కారణమని ఆరోపణ.
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్రతో చర్చలు జరపలేదని విమర్శ.
- తెలంగాణ బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని వ్యాఖ్య.

**హిట్లర్ నా ఆదర్శం కాదు**

తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించిన సీఎం రేవంత్‌రెడ్డి, ప్రజాస్వామ్యాన్ని నమ్మే వ్యక్తి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకోవడం అసంభవమని అన్నారు. "హిట్లర్ నాకు ఆదర్శం అని నేను ఎప్పుడూ చెప్పలేదు. అలాంటి ప్రచారం పూర్తిగా అవాస్తవం" అని స్పష్టం చేశారు.

**కేబినెట్ విస్తరణపై క్లారిటీ..**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఎలాంటి చర్చలు జరగలేదని సీఎం వెల్లడించారు. ఈ అంశంపై వస్తున్న ఊహాగానాలను కూడా ఆయన కొట్టిపారేశారు. మొత్తంగా.. పవన్ కల్యాణ్ స్వేచ్ఛ నుంచి జగన్ సభల వరకు, బీజేపీ వైఖరి నుంచి కిషన్‌రెడ్డి పాత్ర వరకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. రాజకీయ వర్గాల్లో ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

## రేవంత్‌కే ఫ్యూచర్ లేదు.. ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ..?

- మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?
- ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్12(ప్రజా ప్రతిభ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న



అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే

మిగతా 2లో..





# ఓట్ల వేటలో దొంగదారి..!

- 'ఫేక్ ఓట్ల' పేరుతో భారీ కుట్ర.. 35 శాతం ఓట్ల తొలగింపే లక్ష్యం
- కేంద్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: మంత్రి పొంగులేటి ఆగ్రహం
- పాలేరు బీఎల్‌ఏల శిక్షణ శిబిరంలో బీజేపీపై తీవ్ర విమర్శలు

ఖమ్మం, జూన్ 12 (ప్రజా ప్రతిభ): దేశంలో ప్రతిపక్ష పార్టీలను, బీజేపీ యేతర రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పర్చేందుకు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలకు పాల్పడుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఓటర్ల జాబితాల సవరణ పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆయన విమర్శించారు.

టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) అవగాహన శిక్షణ శిబిరం శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పీవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఘాటు విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

- ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం
- కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం

కరీంనగర్,జూన్12(ప్రజా ప్రతిభ): రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని



ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల

మిగతా 2లో..

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

- పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి



హైదరాబాద్,జూన్12(ప్రజా ప్రతిభ): సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా

మిగతా 2లో..




# ముడిచమురు సరఫరాలో అంతరాయం



**ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు**

**పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం**

**న్యూఢిల్లీ,జూన్12(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర రిటైల్‌లో లీటర్‌కు రూ.95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్టు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తాజా ఆదేశాలిచ్చింది. పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్ నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్విక్రయించ కూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## ఓట్ల వేటలో దొంగదారి..!

మొదటిపేజీ తరువాయి..

**'ఎస్ఐఆర్' పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర..**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మంత్రి పొంగులేటి "ప్రజాస్వా మ్యానికి ముప్పు"గా అభివర్ణించారు.

"కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో 10 నుంచి 35 శాతం వరకు ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా ముద్రవేసి జాబితా నుంచి తొలగించే కుట్ర జరుగుతోంది. పేర్లలో చిన్నపాటి స్పెల్లింగ్ పొరపాట్లు, వయస్సులో స్వల్ప తేడాలను సాకుగా చూపించి ఓటర్ల హక్కులను హరించే దుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపిం చారు. బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని అమలు చేశారని, ఇప్పుడు తెలంగాణలోనూ అదే ఫార్ములాను ప్రయోగించాలని చూస్తున్నారని అన్నారు.

**కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి**

ఓటర్ల జాబితాలో ప్రతి పేరును క్షుణ్ణంగా పరిశీలించాలని, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ సైనికులు కాపలా కాయాలి" అని సూచించారు.

**'నిన్న ఓట్లు.. నేడు సీట్లే దొంగిలిస్తున్నారు'**

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను ప్రస్తావించిన మంత్రి పొంగులేటి, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "మీనాక్షి నటరాజన్‌కు గెలుపుకు అవసరమైన సంఖ్య కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఒక పాత ఎఫ్ఐఆర్‌ను సాకుగా చూపించి నామినేషన్‌ను తిరస్కరించారు. కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని అక్రమంగా దూరం చేశారు" అని ఆరోపించారు.

**ప్రజాస్వామ్యంపై దాడి: పొంగులేటి**

"ఇప్పటి వరకు ఓట్లను దొంగిలించిన వారు.. ఇప్పుడు ఏకంగా సీట్లనే దొంగిలించే స్థాయికి దిగజారారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు.

- 10-35 శాతం ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ఎస్ఐఆర్ ప్రక్రియను "దొంగదారి చర్య"గా అభివర్ణించిన మంత్రి
- కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ వ్యూహమని విమర్శ
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఆగ్రహం
- "నిన్న ఓట్లు.. నేడు సీట్లే దొంగిలిస్తున్నారు" అంటూ కేంద్రంపై ఫైర్

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వేడి రాజుకున్న వేళ మంత్రి పొంగులేటి చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి..

చెప్పిందని అన్నారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా తమకు స్థిరమైన సరఫరాదారుగా ఉందని కూడా మంత్రి జైశంకర్ తెలిపారు. యూఎస్ మాత్రం పరస్పర విరుద్ధ విధానాలను అవలంబించిందని అన్నారు. యూఎస్ నిర్ణయాలకు నైతిక ప్రాముఖ్యాన్ని ఆపాదించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడ్డారు. అప్పట్లో అమెరికా భారత్‌ను ప్రత్యేకంగా అభ్యర్థించింది. చమురు మార్కెట్ స్థిరత్వం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని చెప్పింది. ముడి చమురు ధరల లభ్యత, ధరల ఆధారంగా మేము కొనుగోళ్లు చేస్తాము' అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా విషయంలో భారత్ మరీ ఉదారంగా వ్యవహరిస్తూ ముడి చమురు కొనుగోలు చేస్తోందన్న ఒక విలేకరి ఆరోపణపై మంత్రి ఈ మేరకు స్పందించారు. ఆ సమయంలో మార్కెట్‌లో ముడి చమురులో అధిక భాగం రష్యాకు చెందినదేనని అన్నారు. భారత్‌కు ఎంతోకాలంగా ముడి చమురును సరఫరా చేస్తున్న పశ్చిమాసియా దేశాల క్రూడాయిల్ ను ఐరోపా దేశాలు ఎక్కువగా కొనుగోలు చేసేవని చెప్పారు. ఆ పరిస్థితుల్లో తాము తమ దిశను మార్చుకోవాల్సి వచ్చిందని వివరించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నామని మొదట సుంకాలు విధించారు. ఆ తరువాత మళ్లీ వాటిని సడలించారు. కాబట్టి, ఇక్కడ ఏదో గొప్ప సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నట్టు భావించకూడదు. ఇది నైతికతకు సంబంధించిన అంశంగా పరిగణించడం అనవసరం అని మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రష్యా విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానంపై ఐరోపా దేశాలు చేస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రష్యా చమురు కొంటున్నందుకు తమను ప్రశ్నిస్తోన్న ఆ దేశాలు విక్రయించిన ఆయుధాలతో ప్రత్యర్థులు భారత్‌పై దాడులకు ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత్ దేశ ఇంధన ఎంపికలను ఆయన సమర్థించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు అమెరికానే రష్యా చమురు కొనుగోలు చేయమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి రష్యాతో భారత్ మరీ సానుకూలంగా వ్యవహరిస్తోందని, ఆ దేశ చమురుపై అతిగా ఆధారపడుతోందని ఈ చర్చలో మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి మంత్రి సూటిగా బదులిచ్చారు. భారతదేశ ప్రత్యర్థులకు ఐరోపా దేశాలు ఆయుధాలు అమ్మిన విషయాన్ని గుర్తుచేసి, స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్ తయారుచేసిన ఆయుధాలతో ఏ ఐరోపా దేశం పైనా దాడి జరగలేదు. ఐరోపా ఆయుధాల విషయంలో కూడా నేను అలా చెప్పగలిగితే బాగుండేది. ఐరోపా ఆయుధాలు అమ్మింది. వాటిని భారత్‌పై దాడి చేయడానికి ఉపయోగించారు. ఇప్పుడే కాదు.. కొన్నేళ్లుగా అలా జరుగుతోంది. ఐరోపాను ప్రమాదంలో పడేసే పని ఏదీ భారతీయులు చేయలేదని పేర్కొన్నారు. అలాగే రష్యా చమురు విషయంలో భారత విధానంపై మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇక్కడ నేను రెండు విషయాలు గమనించాను. మేం ధర, లభ్యత ఆధారంగా చమురు కొనుగోలు చేస్తాం. ఆవిధంగా చూసుకుంటే.. అప్పుడు మార్కెట్లో లభించే చమురులో అధికభాగం రష్యాకు చెందినదే. మరోవైపు మాకు ఎప్పటినుంచో చమురు సరఫరా చేసే పశ్చిమాసియా నుంచి అప్పుడు ఐరోపా చమురు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల ఆధారంగానే మేం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఆంక్షలు, వాణిజ్యం, ఇంధన భద్రత విషయంలో పశ్చిమదేశాల విధానాలలో ఉన్న వైరుధ్యాలను ప్రశ్నించారు. పక్షపాత ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగానే భారత ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు.

## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

## తిరుగుబాటు ఎంపీల కొత్త ఎత్తుగడ

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే తమ గ్రూపు స్పీకర్‌కు ఒక రిప్రజెంటేషన్ సమర్పించిందని, తమను 'రియల్ టీఎంసీ' పార్లమెంటు గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు ఈనెల 15న మరోసారి కలుసుకోనున్నామని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా తెలిపారు. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటుకు, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు మద్దతించేందుకు రెబల్ ఎంపీలు పట్టుదలగా ఉండగా, వారికి మద్దతిస్తున్న వారిలో బసునియా ఉన్నారు. ఆయన కూచ్ బెహర్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ ఎంపీలను ఫిరాయింపులకు కొందరు ప్రోత్సహిస్తున్నారంటూ టీఎంసీ ఎంపీ కీర్తి అజాద్ చేసిన ఆరోపణలను బసునియా తోసిపుచ్చారు. ఆయన అబద్ధాలాకోరు అనీ, ఆ విధంగా చెప్పడం సరికాదని అన్నారు. తాము 19 మంది ఎంపీలమనీ, ఆయన కూడా ఒక ఎంపీయేనని, ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిదికాదని చెప్పారు. తిరుగుబాటు ఎంపీలకు కకోలీ ఘోష్ దస్తిదార్ నాయకత్వం వహిస్తున్నారు. లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్టుగా ఆమె ఇటీవల ప్రకటించారు. ఈ గ్రూపులో శతాబ్దీ రాయ్, యూసుఫ్ పఠాన్, సయోనీ ఘోష్, శత్రుఘ్నసిన్హా తదితర ఎంపీలు ఉన్నారు.

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపవు వ్యవహారం

**బోస్టన్ కోర్టు తీర్పుపై సవాల్ చేయనున్న న్యాయశాఖ**

**వాషింగ్టన్,జూన్12(ప్రజా ప్రతిభ):** హెచ్-1బీ వీసా ఫీజు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అస్సలు వెనక్కి తగ్గేది లేదని తేల్చారు. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేసేందుకు అమెరికా న్యాయశాఖ చర్యలు చేపట్టింది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే, దీన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ నేతలు ఉన్న రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈ క్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. దీంతో పలు కంపెనీలకు ఊరట లభించనట్లయ్యింది.

## సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

మొదటిపేజీ తరువాయి..

సాయితో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం, ఎన్‌ఓసీ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క?సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క-సారక్క ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్‌ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క,సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్?2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలరంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మక్క-సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్?2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప-పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రామప్ప?పాకాల లింక్ కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ నర్సంపేట ప్రాంతంలో 22,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలోని కొంత ఆయకట్టు స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను 2021 ఆగస్టు 31న కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. హైడ్రాలజీ డైరెక్టరేట్, కాస్ట్ ఎస్టిమేట్స్ డైరెక్టరేట్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర భూగర్భ జల మండలి సహా పలు ప్రధాన అనుమతులు ఇప్పటికే లభించాయని చెప్పారు. 2024 జూలై నుంచి 2026 జనవరి వరకు కేంద్ర జల సంఘం కోరిన వివరాలన్నింటికీ తెలంగాణ నీటిపారుదల శాఖ సమగ్ర సమాధానాలు సమర్పించిందన్నారు.

ఎన్‌ఓసీ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా నిరంతరంగా కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 26, ఆగస్టు 12, 2025 జనవరి 24, ఏప్రిల్ 23 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అధికారిక లేఖలు రాసినట్లు తెలిపారు. 2025 సెప్టెంబర్ 22న రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అంతే గాకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో, కేంద్ర జల సంఘం చైర్మన్‌తో కూడా ఈ అంశంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తులు పంపి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతుండటం, తెలంగాణ ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేయడం, ముంపు ప్రభావితులకు నష్టపరిహారం చెల్లించేందుకు ముందుకు రావడం, రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణం నెలకొనడం వల్ల ఎన్‌ఓసీ త్వరలోనే లభించే అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. త్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎన్‌ఓసీ జారీ చేసిన వెంటనే కేంద్ర జల సంఘం అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ డీపీఆర్ తుది పరిశీలన పూర్తి చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో సమ్మక్క?సారక్క బ్యారేజ్ అమలుకు ఉన్న చివరి ప్రధాన పరిపాలనా అడ్డంకి కూడా తొలగిపోయే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.ాల ప్రయోజనాలు, సాగునీటి భద్రత, తాగునీటి అవసరాలు, అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలు ? ఈ నాలుగు అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం సమ్మక్క-సారక్క ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

మొదటిపేజీ తరువాయి..

కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

మొదటిపేజీ తరువాయి..

సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్‌లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

## రేవంత్‌కే ఫ్యూచర్ లేదు.. ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ..?

మొదటిపేజీ తరువాయి..

ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు.

కాంగ్రెస్ అసమర్థ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

# మానవ హక్కుల ఉద్యమకారుడు మల్లికంటి శంకర్ దుర్మరణం

## - రాజుపేటలో రోడ్డు ప్రమాదం విషాద ఛాయలు

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు పెట్టం రాజు సంతాపం

ములుగు, జిల్లా ప్రతినిధి/ జూన్ 12: ( ప్రజా ప్రతిభ )



జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ఈసీ మెంబర్, మానవ హక్కుల ఉద్యమకారుడు మల్లికంటి శంకర్ గురువారం రాత్రి మంగపేట మండలం రాజుపేట గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మానవత్వానికి ప్రతీకగా, బాధితుల పక్షాన నిరంతరం పోరాడే నిబద్ధత గల సామాజిక సేవకుడిగా గుర్తింపు పొందిన శంకర్ మృతి పట్ల ప్రజా సంఘాలు, ఉద్యమకారులు, సామాజిక వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి.మల్లికంటి శంకర్ జాతీయ మానవ హక్కుల కమిటీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, అన్యాయం జరిగిన ప్రతి సందర్భంలో బాధితులకు అండగా నిలిచేవారని సహచరులు గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన నిబద్ధత ప్రత్యేకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ న్యాయం కోసం ఆయన చేసిన కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టం రాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శంకర్ మృతి మానవ హక్కుల ఉద్యమానికి, సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. "జీవితం ఒక ప్రయాణం, మనిషి ఒక జ్ఞాపకం, కాలం ఒక నిమిషం. కానీ మంచి మనుషులు ఎప్పటికీ మరపురారు. మల్లికంటి శంకర్ వంటి సేవాభావం కలిగిన వ్యక్తులు శారీరకంగా దూరమైనా, వారి మంచితనం, ప్రజా సేవలు సమాజ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని ఆయన భావోద్వేగంతో తెలిపారు.శంకర్ గారి ఆకస్మిక మరణం పట్ల జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.మల్లికంటి శంకర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు మరియు మానవ హక్కుల పరిరక్షణ పట్ల చూపిన అంకితభావాన్ని కొనసాగించేందుకు కట్టుబడి ఉంటామని పలువురు పేర్కొన్నారు.

# ఈనెల 14న జమ్మాపూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## ప్రచార రథం ప్రారంభించిన దళిత నాయకులు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం జమ్మాపురం గ్రామంలో ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం రాములు ఎర్రం చంద్రయ్య, డాక్టర్ ఎర్రం నాగేంద్రం తెలిపారు. అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ సందర్భంగా పానగల్ మండల కేంద్రంలో ప్రచార రథం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత దళితుల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ తో పాటు రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. బిజెపి కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఏ సుధాకర్ రావు. డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి. ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, రాష్ట్ర కోఆర్డినేటర్ ముప్పారి పురుషోత్తం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోనీ యాదగిరి మాదిగ, తదితరులు హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన కులాలకు చెందిన ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా హాజరుకావాలని అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుము బిగించాలని పిలుపునిచ్చారు.





# ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

## శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

## - చైర్మన్ గా చింతల మనోహర్ రెడ్డి

కల్వకుర్తి / ఉర్కొండ జూన్ 12, ( ప్రజా ప్రతిభ ) ;

ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని నూతనంగా చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతల మనోహర్ రెడ్డి అన్నారు.మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఉర్కొండపేట గ్రామానికి చెందిన చింతల మనోహర్ రెడ్డిని నియమించినట్లు ఆలయ ఈవో సత్యచంద్రా రెడ్డి తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా ఊర్కొండపేటకు చెందిన తీర్మని లక్ష్మిదేవి, మ్యాకల శ్రీనివాసులు, బూర్గుపల్లి రవీందర్, వడ్డేమోని చిన్న బాలయ్య, చింతల మధుసూదన్ రెడ్డి, అరెడ్ల జయమ్మ, మొందేళ్ల రాజేష్ గుడిగానిపల్లి కి చెందిన చిదిరే ఆంజనేయులు మాధారంకు చెందిన గొడుప్పరి గణేష్ తిమ్మన్న పల్లి కి



చెందిన గంజి జగదీశ్వర్ ఇప్పపహాడ్ కు చెందిన మాధారం శ్రీనివాస్ గౌడ్ నర్సంపల్లి కి చెందిన వాగుల్ దాస్ రమేష్ గౌడ్ గుండ్లగుంట పల్లికి చెందిన పర్వతం సునీతలను నియమించినట్లు ఈవో పేర్కొన్నారుఈ సందర్భంగా నూతనంగా నియామకమైన చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ మండల మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషా మండల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని భక్తులకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని తెలిపారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ రోడ్డు భద్రత అందరి బాధ్యత

## సైబర్ నేరాలకు అడ్డుకట్ట

## శాంతి భద్రతలు ప్రథమ కర్తవ్యం

## నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలతో పాటు మాదక ద్రవ్యాల నియంత్రణ, బాల కార్మికుల నిర్మూలన తో పాటు సైబర్ క్రైమ్ నేరాలు శాంతిభద్రతలకు విషయంలో పోలీసులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సీటు బెల్టు తప్పక ధరించాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అరైవ్- అలైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రత మన అందరి బాధ్యతగా భావిస్తూ రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలని సూచించారు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలలో భావి తరాలకు భరోసా ఇవ్వవలసిన యువత అతివేగంతో రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక సైబర్ క్రైమ్ నేరాలు ఎప్పటికక్కడ కట్టడి చేస్తున్నామని సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని తమ తమ వ్యక్తిగత సమాచారం ఇతరులకు అందించకుండా జాగ్రత్త వహించాలని తప్పుడు ఫోన్ కాల్స్ ఫేక్ కాల్స్ నమ్మవద్దని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలకు చదువుకున్న విద్యావంతులు కూడా మోసపోతున్నారని గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాసులు రైతులు వ్యవసాయ కూలీలు తమ తమ బ్యాంకు వివరాలు ఇతరులకు చెప్పొద్దని ఆయన సూచించారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లాలో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఎక్కడ కూడా గంజాయి, గుట్కా పాన్ మసాలా, ఇతర మత్తు పదార్థాలను సేవించిన విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తి యొక్క జీవితాన్ని నాశనం చేస్తుందని కుటుంబం వీధిన పడుతుందని ఆయన అన్నారు. డ్రగ్స్ మరియు గంజాయి ఒంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మదకద్రవ్యాల వల్ల తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతూ సమాజంలో నేరాలు పెరగడం కుటుంబాల్లో చిచ్చులు గొడవలు జరగడం మాటక ద్రవ్యాల వ్యసనానికి ఒక కారణం అవుతుందని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని అన్నారు. వీటితో పాటు ముఖ్యంగా బాల కార్మికుల నిర్మూలన కోసం తనిఖీలు చేపడుతున్నామని బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మికులను గుర్తించి సమీపంలోని పాఠశాలలకు పంపించే విధంగా పోలీసులతోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన సూచించారు.



# సంపాదకీయం

## వరుణుడి వరం.. మన బాధ్యత

### జల సంరక్షణ హరిత సంకల్పం

### రైతు భద్రతతోనే సుసంపన్న భారతానికి బాటలు




జూన్ నెల వచ్చిందంటే భారతీయ జీవితంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనట్టే. మండిపోతున్న ఎండలతో అల్లాడిపోయిన భూమాతను చల్లబరుస్తూ నైరుతి రుతుపవనాలు దేశాన్ని పలకరిస్తున్నాయి. ఒకవైపు పాఠశాలలు పునఃప్రారంభమై పిల్లల కిలకిలరావాలతో ప్రాంగణాలు కళకళలాడుతుండగా, మరోవైపు తొలి జల్లులతో పొలాల్లో నాగలి దించేందుకు రైతన్న సన్నద్ధమవుతున్నాడు. ప్రకృతి నవ్వుతోంది.. కానీ ఆ నవ్వు వెనుక కొన్ని గంభీర హెచ్చరికలు కూడా దాగి ఉన్నాయి.

**ఎండల ఎఫెక్ట్... ప్రకృతి ఇచ్చిన వార్నింగ్**

గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా నమోదైన రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు మానవాళికి ఒక గట్టి హెచ్చరికను జారీ చేశాయి. అడవుల నరికివేత, పెరుగుతున్న కాలుష్యం, కాంక్రీట్ అరణ్యాల విస్తరణ కారణంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ఫలితంగా ఒకవైపు భయంకరమైన ఎండలు, మరోవైపు అతివృష్టి లేదా అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే దాని మూల్యం ఎంత భారీగా ఉంటుందో ఈ వేసవి మనకు స్పష్టంగా చూపించింది. ఇది కేవలం వాతావరణ మార్పు కాదు... మానవాళికి ప్రకృతి జారీ చేసిన చివరి హెచ్చరిక.

**రైతన్న ఆశలపై నకిలీల దాడి**

వర్షం పడితే రైతు ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది. కానీ అదే సమయంలో అతని ఆశలపై నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల రూపంలో ఒక పెను ముప్పు ముసురుకుంటోంది.

అప్పులు చేసి, ఆశలతో పెట్టుబడి పెట్టే రైతు నకిలీ విత్తనాల బారిన పడితే పంట మాత్రమే కాదు... మొత్తం కుటుంబ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ప్రతి ఏటా కోట్ల రూపాయల నష్టం రైతులను కుంగదీస్తోంది. అయినప్పటికీ కొందరు అక్రమ వ్యాపారులు లాభాల కోసం రైతు జీవితాలతో చెలగాటమాడుతూనే ఉన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తన వ్యాపారులపై ఉక్కుపాదం మోపాల్సిన సమయం ఆసన్నమైంది.

**వర్షం గ్రామాలకు వరం.. నగరాలకు పరీక్ష**

గ్రామాల్లో వర్షాలు ఆనందాన్ని పంచితే, నగరాల్లో మాత్రం ఆందోళనను పెంచుతున్నాయి. కొద్దిపాటి వర్షానికే రోడ్లు జలమయమవడం, ట్రాఫిక్ స్తంభించడం, విద్యుత్ అంతరాయాలు, దోమల వ్యాప్తితో వ్యాధులు పెరగడం ప్రతి ఏడాది కనిపించే దృశ్యాలే.

చెరువుల ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థల వైఫల్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం నగరాలను వర్షాలకు బలహీనంగా మారుస్తున్నాయి. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాదు... సమస్య రాకముందే పరిష్కరించడం పాలకుల బాధ్యత.

**హరిత సంకల్పమే భవిష్యత్తుకు భరోసా..**

ఈ వర్షాకాలాన్ని కేవలం ఒక సీజన్‌గా కాకుండా, ప్రకృతిని పునరుద్ధరించే అవకాశంగా మలచుకోవాలి.

- ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి.
- చెరువులు, కుంటల పూడికతీతకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలి.
- రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలి.
- పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

**ముగింపు: ప్రకృతిని కాపాడితేనే... భవిష్యత్తు భద్రం**

వర్షపు ప్రతి చినుకు జీవానికి సంకేతం. కానీ ఆ చినుకులు మన భవిష్యత్తును సుసంపన్నం చేయాలంటే ప్రకృతితో సమతుల్య జీవనం అవసరం. గ్లోబల్ వార్మింగ్ అనేది రేపటి సమస్య కాదు... నేటి వాస్తవం.

రైతు భరోసాగా ఉండాలి...
నగరాలు సురక్షితంగా ఉండాలి...
ప్రకృతి పచ్చగా ఉండాలి...
పాలకుల ప్రణాళికలు మారాలి...
ప్రజల భాగస్వామ్యం పెరగాలి
అప్పుడే వరుణుడి వరం నిజమైన హరిత విప్లవానికి నాంది పలుకుతుంది.

సంపాదకులు :
'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**వేతనాలు, భోజన బిల్లులు పెంచాలని ఎమ్మార్వోకు వినతి**



**నడిగూడెం, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**
మండల పరిధిలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ ఎస్. సూరయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన బిల్లులు, వేతనాలు గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా మధ్యాహ్న భోజన సరుకుల రేట్లు, కార్మికుల వేతనాలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం అందుతున్న పారితోషికంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, మధ్యాహ్న భోజన నిర్వహణలో నష్టాలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉమా, జంపాల ధనమ్మ, విమల, పొంగు బుల్లెమ్మ, బాణాల భద్రమ్మ, పొంగు మరియమ్మ, పోతురాజు వెంకటరమణ, గరుడపల్లి నాగమ్మ, పప్పుల నాగమ్మ, ఈశ్వరమ్మ, ఆమూతు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ప్రీ-ప్రైమరీ టీచర్ ఆయా పోస్టులకు భారీ స్పందన

**1 టీచర్ పోస్టుకు,1 ఆయా పోస్ట్ కు 52 దరఖాస్తులు**



**నడిగూడెం, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**
మండల పరిధిలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల–2లో నూతనంగా మంజూరైన ప్రీ–ప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం చేపట్టిన టీచర్, ఆయా పోస్టుల భర్తీకి విశేష స్పందన లభించింది. ఒక టీచర్ పోస్టుకు 34, ఒక ఆయా పోస్టుకు 18 దరఖాస్తులు అందినట్లు మండల విద్యాధికారి వనం సత్యనారాయణ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కోసం సంబంధిత వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఎంపిక ప్రక్రియ పూర్తైన వెంటనే తుది ఎంపిక జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**నడిగూడెంలో గురుకుల విద్యార్థులతో మానవహారం, ప్రతిజ్ఞ**



**నడిగూడెం, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నడిగూడెంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, సర్పంచ్ దున్న శ్రీనివాస్ పాల్గొని మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనను సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ముందుకు రావాలని సూచించారు. భావి భారత నిర్మాణానికి యువత కీలకమని, ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంటామని పాల్గొన్న విద్యార్థులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం

**రాయికల్, జూన్ 12 (ప్రజా ప్రతిభ)**
రాయికల్ పట్టణంలో శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దాదాపు 5 ఎకరాలలో ఉన్న ఈతవనాలు దగ్ధమయ్యాయి. రాయికల్ పట్టణ గౌడ సంఘానికి చెందిన స్థానిక ఇటిక్యాల రోడ్డులో గల శివారులోని ఈత వనానికి మంటలు చెలరేగి సుమారు 800 చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటన స్థలంలో ఉన్న గీత కార్మికులు ఫైర్ ఇంజిన్‌కు ఫోన్ చేసినప్పటికీ ఆలస్యం కావడంతో చెట్లు పూర్తిగా కాలిపోయి నష్టం వాటిల్లింది. నష్టపోయిన గీత కార్మికులు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.





# చండూరులో మున్సిపల్ భూమి ఆక్రమణల తొలగింపు

**5042 గజాల స్థలం స్వాధీనం**
**కృష్ణ చైతన్య వెంచర్‌లో అక్రమ విక్రయాలకు బ్రేక్.. ఫెన్సింగ్, బోర్డుల ఏర్పాటు**





**చండూరు, జూన్ 12( ప్రజా ప్రతిభ):**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ చైతన్య వెంచర్‌కు సంబంధించిన లేఅవుట్ ఆమోదం సమయంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, ప్రజా ప్రయోజనాలు , మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం విస్తీర్ణంలో 10% భూమిని మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. ఈ మేరకు 5042 గజాల భూమి చండూరు మున్సిపాలిటీకి అప్పగించబడింది. అయితే, కాలక్రమేణా మున్సిపాలిటీకి చెందిన ఈ భూమిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, తదనంతరం క్రయవిక్రయాలకు పాల్పడినట్లు గుర్తించబడింది. మున్సిపాలిటీ ఆస్తిగా ఉన్న భూమిని వ్యక్తిగత ఆస్తిగా చూపిస్తూ విక్రయాలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీ అధికారులు సంబంధిత భూమికి సంబంధించిన రికార్డులు, లేఅవుట్ పత్రాలు , ఇతర ఆధారాలను పరిశీలించి, అక్రమ ఆక్రమణలను తొలగించి, సంబంధిత భూమిని మున్సిపాలిటీ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో మరల ఎటువంటి అక్రమ ఆక్రమణలు ,అనధికారిక క్రయ విక్రయాలు జరగకుండా ఉండేందుకు ఆ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా, ఇది చండూరు మున్సిపాలిటీకి చెందిన ఆస్తి అని స్పష్టంగా తెలియజేస్తూ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యల ద్వారా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడం, ప్రజా ప్రయోజనాలను కాపాడడం , ప్రభుత్వ భూములపై అక్రమ కార్యకలాపాలను నిరోధించడం లక్ష్యంగా చర్యలు చేపట్టబడ్డాయి. మున్సిపాలిటీకి చెందిన ప్రజా ఆస్తుల రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. కాబట్టి ఇటువంటి భూములపై ఎవరైనా అనధికారికంగా ఆక్రమణలు చేయడం, క్రయవిక్రయాలు నిర్వహించడం , మున్సిపాలిటీ హక్కులకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేయమైనది.

# చండూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ







**చండూరు, జూన్ 12( ప్రజా ప్రతిభ):**
చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు చండూరు మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో పారిశుధ్య సిబ్బందికి సబ్బులు, బెల్లం ,కొబ్బరి నూనె పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి శ్రమ వల్లనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. , పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీ అభివృద్ధిలో అంతర్భాగమని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి ఆరోగ్యం, భద్రత , సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుధ్య సిబ్బంది మున్సిపాలిటీ చేపట్టిన ఈ సంక్షేమ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ సంక్షేమం పట్ల శ్రద్ధ చూపుతున్న చైర్మన్, కమిషనర్ , ప్రజాప్రతినిధులు , అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు , 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, కో–ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్ , పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

# భవన నిర్మాణ కార్మిక సంఘం 8వ రోజు నిర్విర్తిగా సమ్మె

**పాల్గొన్న వివిధ అనుబంధ సంఘం రాష్ట్ర నాయకులు**



**చౌటుప్పల్, జూన్ 12(ప్రజా ప్రతిభ)**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం 8వ రోజు నిరువదిక సమ్మె కార్మికులు మరియు మహిళా కార్మికుల విజయవంతం చేసినారు. ఈ సమ్మెకు మద్దతుగా ఐఎన్టియుసి నాయకులు ఐఎన్టియుసి అనుబంధ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కార్మికుల కొరకు పోరాడు న హక్కులను ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు తమ డిమాండ్లను దిగితపూర్వక చౌటుప్పల్ వినతి పత్రం అందజేశారు. మరియు ఎమ్మార్వో వారికి అందజేశారు. ఆర్డీవో వారు మాట్లాడుతూ మీ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తానని అన్నారు. గుండెపోని రాములు, బొల్లమోని నరసింహ, సుక్క యాదయ్య, ఎర్ర శ్రీనివాస్, నెల్లికంటి నరసింహ, ఒగ్గు యాదయ్య, కడప నరసింహ, కడుపు లింగస్వామి, పగిళ్ల రాజు, బక్క కిషన్, పిట్టల దుర్గయ్య, గుజ్జ ల రాజు, నిగరే కంటి సుక్కయ్య, బిక్షపతి, రమణ ఓని వెంకటేశం, వీర పరమేశం, నందగిరి వెంకటయ్య, సుభాష్, అన్న మల్లయ్య, సుభాన్, దొడ్డి వెంకటేశం, వీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.....

# సుమన్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు సీనియర్ నాయకులు

చౌటుప్పల్, జూన్ 12(ప్రజా ప్రతిభ)






చౌటుప్పల్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి వారి తమ్ముడు చింతల సుమన్ రెడ్డి అకాల మరణం సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు అన్నారు. గురువారం రోజున సుమన్ రెడ్డి పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్ర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడు గా సుమన్ రెడ్డి గుర్తింపు పొందాలని కొనియాడారు. కార్మికుల, రైతుల, పేద ప్రజల, హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నా.రు. చౌటుప్పల్ సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యలపై ఉద్యమాల నిర్మాణానికి సుమన్ రెడ్డి విశేష కృషి చేశారని ఆయన ఆశయాలు కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ అంతిమయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు మేక అశోక రెడ్డి, యాదిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, అవ్వారి రామేశ్వరి, బత్తుల శ్రీశైలం, దండ అరుణ్ కుమార్, బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, ఉషంగుల రమేష్, గుజ్జల సురేందర్ రెడ్డి, వీసం విజయ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, కల్వకుంట్ల శివ, కామిశెట్టి ప్రభాకర్, పల్సం రాములు, మీసం చంద్రారెడ్డి పాల్గొనడం జరిగింది.

# న్యూ ప్రిన్స్ కేఫ్ ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి







ఎన్.టి.ఆర్ నగర్, జూన్ 12 (ప్రజా ప్రతిభ ):

మహేశ్వరం నియోజకవర్గంలోని ఎన్.టి.ఆర్ నగర్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ప్రిన్స్ కేఫ్ ను టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. కేఫ్ యజమాని షఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కేఫ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, మస్జిద్-ఎ-బిలాల్ ప్రెసిడెంట్ జనాబ్ మహమ్మద్ అష్రఫ్ సాహెబ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, గట్ల రవీంద్ర, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, దుబ్బాక శేఖర్, మహమ్మద్, అక్బర్, పాషా, సుదర్శన్, నబీ, సమద్, సైదులు, పటేల్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో నిజాం పట్నం మండి రెస్టారెంట్ ఘనంగా ప్రారంభోత్సవం

ఏ ఎస్ రావు నగర్, జూన్ 12(ప్రజా ప్రతిభ )






తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల సాంప్రదాయ రుచులను నగర ప్రజలకు అందించాలనే లక్ష్యంతో "నిజాం పట్నం" రెస్టారెంట్ శుక్రవారం నిర్వాహకులు సురేష్ ఘనంగా ప్రారంభించారు . సికింద్రాబాద్‌లోని ఏఎస్ రావు నగర్, హైటెన్షన్ రోడ్‌లో ఉన్న ఏ ఆర్ కె కాంప్లెక్స్ 2వ అంతస్తులో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన అసలైన రుచులను ఒకే చోట అందించేందుకు ప్రత్యేకంగా ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మండి, కబాబ్స్, బిర్యానీలు, పులావ్‌లు వంటి రుచికరమైన వంటకాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు హాజరై రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ ఫుడ్ డెస్టినేషన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.నాణ్యమైన పదార్థాలతో, పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన ఆహారాన్ని అందించడం తమ లక్ష్యమని యాజమాన్యం వెల్లడించింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధు మిత్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ సికింద్రాబాద్ రీజన్లోని హకీంపేట్ బస్ డిపోను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఈ డి, ఏ, శ్రీధర్

## హకీంపేట్ బస్ డిపో మేనేజర్ సరితా దేవి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):



గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్లోని హకీంపేట్ డిపోను అకస్మాత్తుగా తనిఖీ చేసిన హైదరాబాద్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏ, శ్రీధర్ హకీంపేట్ డిపోను సందర్శించినారు, డిపోలో ఉన్న అన్ని విభాగాల్లో ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అన్ని విభాగాల్లో ఫైల్స్ ను చెక్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా హకీంపేట్ డిపో బస్ మేనేజర్ సరితా దేవి ఈ డి, ఏ శ్రీధర్ కు శాలువాతో సన్మానించినారు, ఆ తర్వాత డిపో ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది, బస్ డిపో పరివరణం బాగుందని డిపో మేనేజర్ సరితా దేవిని అభినందించారు, డిపో మేనేజర్ సరితా దేవిని హైదరాబాద్ జోనల్ లో నెంబర్ వన్ హకీంపేట్ డిపో తేవాలని డిపో మేనేజర్ సరితా దేవి కి తెలిపారు ,డిపో మేనేజర్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం లోపు డిపోను నెంబర్ వన్ డిపో గా చేసి చూపిస్తానని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీధర్ కు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుచరిత డిప్యూటీ ఆర్ ఎం మహేష్ ఎం.ఎఫ్ రామ్మోహన్, టీ ఏం యు యూనియన్ నాయకులు గోపు శ్రీనివాస్, గ్యారేజీ సెక్రెటరీ రఘు, రమేష్ నాయక్ ,బొట్టు శీను, సీనియర్ రఘు మహేష్ ,ఎల్ వో శుభాను ఉద్దీన్ ఎల్లయ్య కార్మికులు ఉద్యోగులు ఈడి ఏ శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపినారు

# బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



సంస్థాన్ నారాయణపురం, జూన్ 12 (ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గాదరి కిషోర్ కుమార్ ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చదువే చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట



పెన్ పహాడ్, జూన్ 12 (ప్రజా ప్రతిభ):

చదువే చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట అని, పిల్లలను పనిలో కాదు... పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఇన్‌చార్జ్ ఎస్ఐ రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్--యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఒగ్గు సోమన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని, పిల్లలను శ్రమ దోపిడీకి గురిచేయడం, ప్రమాదకరమైన పనుల్లో నిమగ్నం చేయడం కఠిన శిక్షార్హమని తెలిపారు. బాలలపై దాడులు, హింసలను అరికట్టాలని పిలుపునిస్తూ, అనంతరం ప్ల కార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వస్త్రం నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోడి లింగయ్య, హెచ్‌టీయూ ఎస్సై వెంకన్న, సతీష్, సాగర్ రావు, ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్, ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఏలేందర్, సీఆర్పీ వహీద్, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ సికింద్రాబాద్ రీజన్లోని హకీంపేట్ బస్ డిపోను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఈ డి, ఏ, శ్రీధర్

## హకీంపేట్ బస్ డిపో మేనేజర్ సరితా దేవి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):

గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్లోని హకీంపేట్ డిపోను అకస్మాత్తుగా తనిఖీ చేసిన హైదరాబాద్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏ, శ్రీధర్ హకీంపేట్ డిపోను సందర్శించినారు, డిపోలో ఉన్న అన్ని విభాగాల్లో ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అన్ని విభాగాల్లో ఫైల్స్ ను చెక్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా హకీంపేట్ డిపో బస్ మేనేజర్ సరితా దేవి ఈ డి, ఏ శ్రీధర్ కు శాలువాతో సన్మానించినారు, ఆ తర్వాత డిపో ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది, బస్ డిపో పరివరణం బాగుందని డిపో మేనేజర్ సరితా దేవిని అభినందించారు, డిపో మేనేజర్ సరితా దేవిని హైదరాబాద్ జోనల్ లో నెంబర్ వన్ హకీంపేట్ డిపో తేవాలని డిపో మేనేజర్ సరితా దేవి కి తెలిపారు ,డిపో మేనేజర్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం లోపు డిపోను నెంబర్ వన్ డిపో గా చేసి చూపిస్తానని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీధర్ కు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుచరిత డిప్యూటీ ఆర్ ఎం మహేష్ ఎం.ఎఫ్ రామ్మోహన్, టీ ఏం యు యూనియన్ నాయకులు గోపు శ్రీనివాస్, గ్యారేజీ సెక్రెటరీ రఘు, రమేష్ నాయక్ ,బొట్టు శీను, సీనియర్ రఘు మహేష్ ,ఎల్ వో శుభాను ఉద్దీన్ ఎల్లయ్య కార్మికులు ఉద్యోగులు ఈడి ఏ శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపినారు

# తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ నిరుద్యోగులకు గుడ్ న్యూస్

## తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ అపర్ణ కళ్యాణి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 12 (ప్రజాప్రతిభ):



తెలంగాణ రోడ్ రవాణా సంస్థ హైదరాబాద్ జోనల్ శిక్షణ కళాశాల ఐటిఐ చేసిన నిరుద్యోగులు అప్లికేషన్ ఆన్లైన్ ద్వారా పంపాలని ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ తెలిపారు,

ఐటిఐ గ్రేట్ లు వివరాలు1, డీజిల్ మెకానిక్, 10వ తరగతి ఒక్క సంవత్సరం అనుభవం నెలకు 16,500/2, మోటర్ మెకానిక్ పదో తరగతి రెండు సంవత్సరాల అనుభవం నెలకు 16,500/3, వెల్డర్, 8వ తరగతి, ఒక్క సంవత్సర అనుభవం నెలకు 16,500/4, పెయింటర్, 8వ తరగతి నెల 16,500/ఐటిఐ చేసిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ యజమాన్యం నిరుద్యోగులకు తెలిపినారు రేపటినుండి ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కాలేజీ సూపర్డెంట్ తెలిపారు,రన్నింగ్ కాలేజీ ఆఫీస్ నంబర్లు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు ( 9063405310):(9100664 452):(8978598383): ఈ ఈ మొబైల్ నంబర్లకు ఫోన్ చేయగలరు, ఇంత మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఐటిఐ చేసిన విద్యార్థులకు శిక్షణ కాలేజ్ అధికారులు తెలిపినారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శనివారం
జూన్ 13, 2026

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికే ఈ టోర్నమెంట్

**అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 12 ( ప్రజాప్రతిభ)

అలియాబాద్ మున్సిపల్ లో యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతోగాను దోహదపడతాయని అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూక్రీడల ద్వారా యువత బాధ్యత తీసుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం మరియు తోటి ఆటగాళ్లను సమన్వయం చేసుకోవడం నేర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు సామల జస్వంత్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో

**ఈగల్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు..**



శంకర్ పల్లి; జూన్ 12 (ప్రజా ప్రతిభ/సురేష్)

పై అధికారుల ఆదేశానుసారం శుక్రవారం శంకర్ పల్లి మొకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఈగల్ టీమ్ సమక్షంలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించి మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నచిన్న వ్యాపార దుకాణాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలను సందర్శించి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఫ్యూచర్ సిటీ కమిషనరేట్కు చెందిన నార్కోటిక్స్ డిటెక్షన్ డాగ్ "తేజ" (తేజ ), దాని హ్యాండ్లర్ కె. ఆంజనేయులు, ఆర్ఎస్ఐ రాము, మోకిల బౌ× పద్మ సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అక్రమంగా మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని దుకాణదారులు, ప్రజలకు సూచించారు.

## ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు

**తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్**





రామగుండం జూన్ 12 (ప్రజా ప్రతిభ)

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లంబాడి తండా గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి ఠాగూర్ ఉపాధి హామీ పథకం (100 రోజుల పనులు) కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కోవడం జరిగింది.ఈ సందర్భంగా రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్ కూలీలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను ఆత్మీయంగా విన్నారు.పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అంశాలపై చర్చించారు. పెండింగ్ వేతనాలు, చెల్లింపుల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కూలీల సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మీ సమస్యలు మా బాధ్యతవాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ మీతోనే ఉంటారని మనాలి రాజ్ ఠాకూర్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి, రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గద్దల విమల-రాజయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, పెద్దపల్లి జిల్లా ఓబీసీ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, పెద్దపల్లి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి పూదారి సత్తయ్య గౌడ్, సింగం కిరణ్ గౌడ్, జిల్లా యువజన కార్యదర్శి నక్క రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెరల వెనుక బందీ అవుతున్న మనిషి డిజిటల్ ప్రపంచంపై నిరుడు సర్వేష్ ముదిరాజ్

**.సామాజిక బంధాలను దూరం చేస్తున్న స్మార్ట్‌ఫోన్ సంస్కృతి**

**.మానవత్వమే సమాజానికి అసలైన వంతెన తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుడు నిరుడు సర్వేష్ ముదిరాజ్**

**.రీల్స్, షార్ట్స్ మోజుతో ఆలోచనా శక్తి క్షీణిస్తోంది**

**.యాంత్రిక జీవనం నుంచి మానవీయ కోణంలోకి మళ్లాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నిరుడు సర్వేష్ ముదిరాజ్ పిలుపు**

**.తెరల వెనుక బందీ అవుతున్న మనిషి**

**.సాంకేతిక ప్రగతితో పాటు సామాజిక బంధాలు బలహీనపడుతున్నాయన్న ఆందోళన**



శంకర్ పల్లి జూన్ 12 (ప్రజా ప్రతిభ/సురేష్ ):

ఆధునిక యుగంలో సాంకేతికత మనిషి జీవితాన్ని ఎంతో సులభతరం చేసినప్పటికీ, అదే సమయంలో మానవ సంబంధాలను బలహీనపరుస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు నిరుడు సర్వేష్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తం మన అరచేతిలోకి వచ్చేసినప్పటికీ, మన పక్కనే ఉన్న మనిషితో అనుబంధం క్రమంగా దూరమవుతోందని ఆయన పేర్కొన్నారు.నెట్‌వర్క్ సిగ్నల్ బలంగా ఉన్న చోట కూడా మనుషుల మధ్య భావోద్వేగ అనుబంధాలు తెగిపోతున్నాయని అన్నారు.స్మార్ట్‌ఫోన్ తెరలపై గంటల తరబడి గడుపుతున్న నేటి తరానికి, పక్కనే ఉన్న వ్యక్తి బాధను అర్థం చేసుకునే సమయం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది వర్చువల్ మిత్రులు ఉన్నప్పటికీ, మనసులోని బాధను పంచుకునే ఒక నిజమైన స్నేహితుడు కూడా లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఈ పరిస్థితి యువతలో ఒంటరితనం, మానసిక ఆందోళనలను పెంచుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.ఒకప్పుడు మనుషులు యంత్రాలను నియంత్రించేవారని, కానీ ప్రస్తుతం యంత్రాలే మనుషుల ఆలోచనలు, భావోద్వేగాలు, జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయని నిరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు.ఇది నిజమైన పురోగమనమా లేక మానవ విలువల పతనమా అనే అంశంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా రీల్స్, షార్ట్స్ వంటి క్షణిక వినోదాలపై పెరుగుతున్న మోజు యువతలో లోతైన ఆలోచనా శక్తిని దెబ్బతీస్తోందని తెలిపారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలు పనులను సులభతరం చేస్తున్నప్పటికీ, వాటిపై అతిగా ఆధారపడటం వల్ల మానవ మేధస్సులోని సృజనాత్మకత తగ్గిపోతోందని ఆయన హెచ్చరించారు.సమాచారాన్ని వేగంగా అందించే ఈ సాంకేతిక సాధనాలు, మనిషిలో ఉండాల్సిన పరిశీలన, విశ్లేషణ, సృజనాత్మక ఆలోచనలను క్రమంగా మందగింపజేస్తున్నాయని పేర్కొన్నారు.సమాజంలో జరుగుతున్న పరిణామాలు మరింత ఆందోళన కలిగిస్తున్నా యని ఆయన అన్నారు.రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు బాధితుడిని కాపాడే ప్రయత్నం చేయడం కంటే, ఫోన్ తీసి వీడియో చిత్రీకరించాలనే ధోరణి పెరుగుతోందని విమర్శించారు."ఏం జరిగితే మాకేంటి" అనే నిర్లక్ష్య భావన, సామాజిక బాధ్యతల పట్ల ఉదాసీనత, మానవీయ స్పందనల లోపం వంటి లక్షణాలు డిజిటల్ యుగం ప్రభావంతో పెరుగుతున్నాయని తెలిపారు.ఇకనైనా ప్రతి ఒక్కరూ మేల్కొని డిజిటల్ బంధనాల నుంచి బయటపడాలని నిరుడు సర్వేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.కొంత సమయమైనా ఫోన్లను పక్కనపెట్టి పిల్లలతో ముచ్చటించాలని, వృద్ధుల మాటలు వినాలని, సమాజం పట్ల కరుణా భావంతో ముందుకు రావాలని సూచించారు.గోడలను కాదు, మనుషుల మధ్య వంతెనలను నిర్మించే మానవత్వమే నేటి సమాజానికి అత్యంత అవసరమని, యాంత్రిక జీవనం నుంచి మానవీయ జీవన విధానంలోకి తిరిగి రావాలని, మనిషిని మనిషిగా ప్రేమించే సంస్కృతిని పెంపొందించాలని ఆయన కోరారు.

## పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా వీర్లపల్లి గ్రామంలో సందర్శించిన

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**





రామగుండం జూన్ 12(ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఉదయం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రామగుండం కార్పోరేషన్ పరిధి 21వ డివిజన్ వీర్లపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూవీర్లపల్లి ప్రజలకు పునరావాసం కల్పించేందుకు తాను ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే వీర్లపల్లి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు.వీర్లపల్లి గ్రామ ప్రజలకు ప్రభుత్వం ద్వారా స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.వీర్లపల్లి-ఎల్కలపల్లి ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రజలకు రైల్వే గేట్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనివల్ల ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు రామగుండం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గొప్ప నగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ సంక్షేమ ఫలాలను అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ,అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

### గాంధీనగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్

రామగుండం జూన్ 12 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, గాంధీనగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో ఇంటింటికీ పర్యటించి ప్రజలను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు. ప్రజలతో మమేకమవుతూ వారి సంక్షేమమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ గ్రామాన బిఆర్ఎస్ సభ్యత్వా నమోదు బహిష్కరించండి

**ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఏం చేశాడో నిలదీయండి.?**

**మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడికి వెళ్తే అక్కడ ఓటమే.?**

**మా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు గ్రామ గ్రామన బిఆర్ఎస్ సభ్యత్వని వృతి రేకించాలి.**

**విలేకరుల సమా వేశంలో కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్.**

హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 12, ప్రజా ప్రతిభ:



శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమా వేశంలో కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం రోజు జమ్మికుంటలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దానిని ఉద్దేశించి హుజురాబాద్ నియోజకవర్గం మా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు గ్రామ గ్రామన బిఆర్ఎస్ సభ్యత్వని వృతి రేకించాలని పిలుపునిస్తున్నాము. ఎందుకంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరాచకాలు ఈ నియోజకవర్గంలో రోజు రోజుకు పెరిగిపోయాయి. ప్రభుత్వ అధికారులను, వ్యాపారస్తులను, చివరికి పోలీస్ అధికారులను కూడా వేధించే పరిస్థితికిదిగజారాడని ఈ సందర్భంగా తెలియ జేస్తున్న. ప్రజలకు ఎన్నో అబద్ధాలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం పూర్తిగా మర్చి పోయాడు, ఒకవైపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డినాయకత్వాన్ని బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తు మీటింగ్ పెట్టుకుని బహిరంగంగానే ప్రెస్ మీట్ లు పెట్టిన సందర్భాలు ఎన్నో కాని మరోవైపు బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమమని ప్రజల్లోకి వెళ్లడం కౌశిక్ రెడ్డికి సిగ్గుచేటు. ఈ సభ్యత్వ నమోదు ముఖ్యఅతిథిగా ట్రిబుల్ షూటర్ అని చెప్పు కునే మాజీ మంత్రి హరీష్ రావు ఏ ఎమ్మెల్యే ఎన్నిక విజయవంతం చేసిండో చెప్పాలని సూటిగా అడుగుతున్నా, అప్పటి మంత్రి అయిన హరీష్ రావును నమ్మి 2020 దుబ్బాక ఉప ఎన్నిక ఇంచార్జిగా పంపుతే అక్కడ రఘునందన్ రావు ఎలా గెలిచాడో మాజీ మంత్రి హరీష్ రావు చెప్పాలి.?2021 హుజురాబాద్ ఉప ఎన్నిక ఇంచార్జిగా హరీష్ రావు నే నియమించారు. అప్పుడు ఈ ట్రిబుల్ షూటర్ ఎత్తుగడలు, ఆలోచనలు, ప్రణాళికలు ఎటు వెళ్లాయి మూడో సారి కూడా కెసిఆర్ నమ్మి 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇంచార్జిగా ఈ ట్రిబుల్ షూటర్ అయిన హరీష్ రావునేపంపిస్తే మళ్ళీ ఓటమి పాలయ్యాడు. బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడికి వెళ్లిన ఓటమి చెందడమే దీనికి నిదర్శనం కదా? అని అడుగుతున్న మళ్ళీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పక్షానహుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రావడం వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఓటమి చెందడంగ్యారంటీ అని పూర్తిగా వివరించడం జరిగింది.

# ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యత... సద్ది తెచ్చుకుని బువ్వ తింటూ...

**టిఫిన్ బైఠక్ లో రేకొండ స్కూల్ క్లీన్ పై చర్చ..**

**రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..**



చిగురుమామిడి, జూన్ 12 ప్రజా ప్రతిభ

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు."స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్"నిర్వహించారు.అక్కడికి వచ్చిన గ్రామస్తులు,కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు.ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు.పేదల చదవుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని,అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు.ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు.ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని,పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు.అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20లక్షల సాయం చేస్తానని తెలిపారు.తొలి విడతగా రూ.10లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు.స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు.టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు.ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు.మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కు అందించారు.మోదీ 12ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు టిఫిన్ బైటాక్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ గందె చిరంజీవి,గునుకుల పల్లె సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్,నాయకులు పడాల శ్రీనివాస్ గౌడ్,అచ్చ రవీందర్,భీమర లక్ష్మణ్,చెంచాల నాగరాజు సౌజన్య,కారంపురి తార వెంకటేశ్వర్లు,కాసాని సతీష్ యాదవ్,దుడ్డేల నరేష్,గొపగాని శ్రీనివాస్,కలువల సంపత్ రెడ్డి,ముంజ వెంకన్న,పెండ్యాల రాజేందర్,అప్పల శ్రీనివాస్,ఎరుకొండ తిరుపతి, శ్రీమంతుల వెంకటస్వామి,నీల భూమయ్య,చాడ అనిల్ రెడ్డి,అరిగెల రాజేందర్,గంద్రత్ అనిల్,అరిగెల రాజయ్య,విలాసాగరం వినోద్,నక్క కేశవ్,కట్కోజుల ప్రశాంత్,దాసరి సాగర్ రెడ్డి,గంద్రతి రామయ్య,కాసాని సతీష్ యాదవ్,తిప్పారపు శ్రీనివాస్,కయ్యం రజనీకాంత్,సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారములు

**హుజురాబాద్ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.**

**రేకొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు గత విద్యా సంవత్సరం 2025-26.**

**చిగురుమామిడి మండలంలో 10లో మంచి మార్కులు సాధించిన 18మంది విద్యార్థులు.**

**మొదటి స్థానంలో నిలిచిన ఏ.యశ్వంత్ రెడ్డి 557, రెండవ స్థానంలో బి.సాత్విక్ రెడ్డిలను కేంద్ర మంత్రి సన్మానం.**

హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 12, ప్రజా ప్రతిభ:





శుక్రవారం రోజు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ రేకొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు గత విద్యా సంవత్సరం 2025-26 లో చిగురుమామిడి మండలంలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారంలను ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ అందించారు. 562 మార్కులు సాధించి మండలం లోమొదటి స్థానంలో నిలిచిన ఏ.యశ్వంత్ రెడ్డి, 557 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచిన బి.సాత్విక్ రెడ్డిలను ప్రత్యేకంగా కేంద్ర హోంసహాయ శాఖ మంత్రి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చే సన్మానం పొంది, మెమొంటో డిక్షనరీల ను అందుకున్నారు. వీరిద్దరూ మోడల్ స్కూల్ చిన్న మూల్కనూరు నందు పదవ తరగతి చదివిన విద్యార్థులు. అనంతరము ప్రతిభ కనబరిచిన మిగిలిన విద్యార్థులకు డిక్షనరీ, మెమొంటో లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము, ప్రతిభ చూపిన విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క



రాయికల్, జూన్ 12 (ప్రజా ప్రతిభ)

రాయికల్ పట్టణంలో పెద్ద చెరువు దగ్గర పురపాలక సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవం 2026-27 భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ మేనేజర్ వెంకట్ 6వ వార్డ్ కౌన్సిలర్ వేముల మౌనిక బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ అలీ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు ఆర్. పి మెంబెర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు- పర్యావరణం ముద్దు

**15 రోజుల గడువు, ఆ తర్వాత రూ.5వేలు జరిమానా**






రాయికల్, జూన్ 12 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ప్రకటించారు.గ్రామంలోని కిరాణం,చికెన్ షాపులతో పాటు అన్ని వ్యాపార సంస్థల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని ఆదేశించారు.ఈ మేరకు వ్యాపారులకు 15 రోజుల గడువు విధించారు. గడువులోగా ప్రత్యామ్నాయ కవర్లు వాడకానికి మారాలని సూచించారు.15 రోజుల గడువు తర్వాత ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వినియోగించినా రూ. 5,000 జరిమానా విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, కారోబార్ కిషోర్ పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై బి ఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం



వేములవాడ, ప్రతినిధి జూన్ 12 (ప్రజా ప్రతిభ):



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో మహా లింగేశ్వర గార్డెన్స్ లో టి పి సి సి ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బి ఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ ఫుల్కం రాజు, పిసిసి పరిశీలకులు గోపి శెట్టి రాఘవేందర్, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని బిఎల్ఎ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనబడి.. మన బాధ్యత
# కార్యక్రమం: బిజెపి పట్టణ శాఖ





**వేములవాడ, ప్రతినిధి జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపుతో “మనబడి మన బాధ్యత” కార్యక్రమం లో భాగంగా తిప్పాపురం హైస్కూల్లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదటగా టిఫిన్ బయటకు ఏర్పాటు చేసుకొని, స్కూల్ పరిసరాలను శుభ్రపరిచారు. తర్వాత క్లాస్ రూమ్లను శుభ్రపరిచి నీటితో కడగడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల పాలన కార్యక్రమాలలో భాగంగా, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం తిప్పాపురం స్కూల్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. బండి సంజయ్ గారి సారథ్యంలో గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి పిల్లలకు ఏకకాలంలో సైకిల్ పంపిణీ మరియు ఎగ్జామ్ ఫీజులు కూడా చెల్లించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మాట్లాడుతూ మా వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇన్చార్జి ఎర్రం మహేష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్లమెంట్ పరిధిలో జరగని అభివృద్ధి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిందని, పేద ప్రజలకు ఎప్పటికీ ఏదో ఒక సహాయం అందించే కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి సూచనల మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించడం, అలాగే స్కూల్ పిల్లలకు సైకిల్ పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నందుకు బండి సంజయ్ గారికి, కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్, యువ మోర్చా రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ ,నాయకులు పిన్నింటి హనుమాన్లు, రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజ్యం, చిక్కుడు మల్లేశం ,వాసం మల్లేశం, బిల్లా కృష్ణ, నామాల శేఖర్, వివేక్ రెడ్డి, నేరెళ్ల సాయి, అన్నం నరసయ్య, జగన్నాథం శ్రీను, కిరణ్, మోక్షిత్ మరియు పట్టణ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగానికి..
# పాత్రికేయ బృందానికి ధన్యవాదాలు

**సిపిఎం కన్వీనర్ గురిజాల శ్రీధర్.**

**సహకరించిన పాత్రికేయ మిత్రులకు మట్టిని నిలుపుదల చేసిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు.**

**సిపిఎం పార్టీ నిరంతర పోరాట ఫలితంగా ఆగిపోయిన మట్టి దోపిడీదారుల ఆగడాలు.**

**సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్.**



**వేములవాడ, ప్రతినిధి జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్పల్లి మండలం పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున మట్టిని తరలించుక పోతున్న సందర్భంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగం పక్షాన నిలబడి, మట్టి తరలింపు నిలిపివేయాలని అనేకమార్లు ప్రభుత్వ పాలక యంత్రాంగానికి దృష్టికి తేవడంలో సిపిఎం పార్టీ పక్షాన అలుపెరుగని పోరాటం ఫలితంగా, అధికారులు స్పందించి నిలుపుదల చేసిన సందర్భంలో సంబంధిత అన్ని శాఖల అధికారులకు సిపిఎం పార్టీ పక్షాన మరియు రైతాంగ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. రైతాంగం పక్షాన విజ్ఞప్తి, భవిష్యత్తులో ఇలాంటి మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసి జాతి సంపదను పేద, మధ్య తరగతి రైతాంగానికి దక్కే విధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగానికి మరొకసారి మనస్ఫూర్తిగా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ, మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ మనవి.

# రాజన్న ఆలయ అభివృద్ధికి
# రూ.1, 21,111 విరాళం

**బ్రహ్మన్న గారి శ్రీనివాస్ శర్మ- అరుణ.**



**వేములవాడ, ప్రతినిధి జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డ్ ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ శర్మ- అరుణ దంపతులు రూ. 1,21,111,(ఒక లక్ష ఇరవై ఒక వేయి ఒక వంద పదకొండు రూపాయలు) విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన దేవస్థాన సేవ కార్యక్రమాల విస్తరణకు తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. విరాళాన్ని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎల్ రమాదేవి గారికి అందజేయగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారం దాతల ఉదారత తో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం దేవస్థానం ప్రగతికి ఎంతో దోదపడుతుందని, ఈవో రమాదేవి అన్నారు.

# సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం

**జమ్మికుంటలో గులాబీ శ్రేణుల మహాసంగ్రామ సభలా మారిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన.**

**ఎంపీర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో.**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 12, ప్రజా ప్రతిభ:**



హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణం ఎంపీర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం ఘన విజయవంతమైంది. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీ మయంగా మారింది.

**ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు.**



ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగులోనూ బిఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోతుందని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు.

**తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చి దిద్దిన నాయకులు కేసీఆర్.**

తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకులు కేసీఆర్ అని, సంక్షేమం-- అభివృద్ధిరెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**కష్టకాలంలో పార్టీ కోసం అండగా నిలిచిన కార్యకర్తకు బిఆర్ఎస్ అండ.**



పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీ బలం అని, వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సీడ్ వరి, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, మక్క కొనుగోళ్లు, యూరియా సరఫరా, సాగునీటి నిర్వహణ లో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.

**దళితబంధు పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్.**

దళితబంధు పెండింగ్ నిధుల ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించ కుండా ప్రజలను నిరాశ పరచడం బాధాకరమన్నారు. అలాగే హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడానికి బిఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, హరీశ్ రావు ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో సమగ్రఅభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు.

**ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి.**

రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమేప్రత్యామ్నాయం అని ప్రజలు నమ్ముతున్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

**విధుల్లో నిర్లక్ష్యం వద్దు అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దాం:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం జూన్ 12 (ప్రజా ప్రతిభ)**





పోలీస్ సిబ్బంది సంక్షేమం,సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమమని,ప్రతి శనివారం కమిషనరేట్‌లో పోలీస్ సిబ్బందిని కలుస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది,అధికారుల కోసం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏదైనా సమస్యను దర్బార్‌లో చెప్పేందుకు ఇబ్బందిగా అనిపిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని సూచించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మనమందరం ఒక కుటుంబమని, సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించడం ద్వారా రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.సిబ్బంది క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.సిబ్బంది చేయాల్సిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి విధుల్లో నిర్లక్ష్యం వహించినా,పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ, యూనిఫామ్‌పై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక పనుల వైపు ఆలోచనలు రావని పేర్కొన్నారు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా మానసిక, శారీరక ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపాలని,వ్యక్తిగత కారణాలతో ఏర్పడే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని తెలిపారు.కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు ప్రతి శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసే సిబ్బందిని కలుస్తామని,ఏవైనా సమస్యలు లేదా వినతులు ఉన్నట్లయితే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం,శేఖర్, సంపత్,ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు స్లాబ్‌ను
# ప్రారంభించిన గ్రామ సర్పంచ్ జూపాక మమత

**రామగుండం జూన్ 12 (ప్రజా ప్రతిభ)**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్ పూర్ గ్రామం లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు అట్టహాసంగా ఉప్పులేటి శ్రీలత-శంకర్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కి కొబ్బరికాయ కొట్టి పనులు సర్పంచ్ జూపాక మమత-శ్రీనివాస్, అంతర్గం మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బరపటి తిరుపతి పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ఎక్లాస్ పూర్ గ్రామంలో మరో ముందడుగు పడింది. గ్రామ పరిధిలోని ఉప్పులేటి శ్రీలత- శంకర్ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా, నేడు స్లాబ్ పనులను గ్రామ సర్పంచ్ జూపాక మమత-శ్రీనివాస్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, బరుపటి తిరుపతి శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టిప్రారంభించారు లబ్ధిదారురాలు ఉప్పులేటి శ్రీలత-శంకర్ ఇంటి నిర్మాణ పనులు వేగవంతం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జూపాక మమత -శ్రీనివాస్, ఉప్ప సర్పంచ్ లగిశెట్టి రాకేష్ లు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృషి తో ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి పేదవానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే మా సంకల్పమని , గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం అని సర్పంచ్ పేర్కొన్నారు.నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత తగ్గకుండా చూసుకోవాలని, సకాలంలో పనులు పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని అధికారులకు, మేస్త్రీలకు సర్పంచ్ జూపాక మమత- శ్రీనివాస్ ఉప్ప సర్పంచ్ లగిశెట్టి రాకేష్ లు సూచించారు. అనంతరం సొంతింటి కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందనీ,పనులను పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తున్న సర్పంచ్ కి కృతజ్ఞతలనీ లబ్ధిదారులు ఉప్పులేటి శ్రీలత-శంకర్, అన్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపాక మమత- శ్రీనివాస్, అంతర్గాం మండల ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు,ఉప సర్పంచ్ లగిసెట్టి రాకేష్, లబ్ధిదారురాలు ఉప్పులేటి శ్రీలత -శంకర్ కుటుంబ సభ్యులతో పాటు, గ్రామ పంచాయతీ, కార్యదర్శి రమేష్,ప్రజ ప్రతినిధులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చునూర్‌లో ప్రజా పోరాటానికి ఫలితం

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిలో రెవెన్యూ శాఖ బోర్డు

మానకొండూర్, జూన్ 12 ప్రజా ప్రతిభ

పచ్చునూర్ గ్రామంలో అక్రమ కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి విషయంలో గ్రామస్తుల పోరాటం ఫలించింది. కలెక్టర్ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు స్పందించి, వివాదాస్పద స్థలంలో "ప్రభుత్వ భూమి" అని బోర్డు ఏర్పాటు చేశారు.

**ఫిర్యాదు వివరాలు:**

11-05-2026న పచ్చునూర్ గ్రామస్తులు కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నెం. 737లో ఉన్న దూసోళ్ల కుంట, యాదవ్ నగర్ పాత స్మశాన వాటికకు సంబంధించిన ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాకు గురైందని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

అధికారుల చర్యలు:

ఈ ఫిర్యాదుపై స్పందించిన మానకొండూర్ రెవెన్యూ అధికారులు ఈ రోజు సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. విచారణ అనంతరం సర్వే నెం. 737లోని స్థలంలో ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డును ఏర్పాటు చేశారు.

**గ్రామస్తుల హర్షం:**

"అధికార బలంతో ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూసే వారికి ఇది ఒక గుణపాఠం. గ్రామ ప్రజల సహకారం, సత్యం మరియు న్యాయం కోసం చేసిన పోరాటానికి ఇది తొలి విజయం" అని ఫిర్యాదుదారులు తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

**భవిష్యత్ అవసరాల కోసం విజ్ఞప్తి:**

"యాదవ్ నగర్ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ప్రభుత్వ భూమిని శ్మశాన వాటికగా పరిరక్షించి వినియోగించుకునేలా చూడాలి. దీనివల్ల భవిష్యత్తులో స్థలం విషయంలో ఏర్పడే ఇబ్బందులు, వివాదాలు తగ్గి, గ్రామంలో సామరస్యం నెలకొంటుంది" అని గ్రామస్తులు అధికారులకు సూచించారు.



# పద్మశాలి ముద్దుబిడ్డకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబర్..సబ్బని రమేష్

**తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం.**

**సభ్యుని రమేష్ గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితం వారికి పదవి.**

**హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలపడం.**

**బీసీ జేపీసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందెల వెంకన్న.**

హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 12, ప్రజా ప్రతిభ:

హుజరాబాద్ పట్టణంలోని స్థానిక టాప్ రా కార్యాలయం లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబెర్ గా నియమింపబడిన సబ్బని రమేష్ ని పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, తెలంగాణ ఫిలిం అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజర్ టీఏఫ్ టీడి సందెల వెంకన్న మాట్లాడుతూ, హుజురాబాద్ పద్మశాలి ముద్దుబిడ్డ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ పొందడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. సభ్యుని రమేష్ గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితంగా వారికి ఈ పదవి లభించడం పట్లహుజురాబాద్ కు గర్వకారణమని తెలియ జేయడమే కాకుండా వారి నియామకం వలన హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలియ జేసినారు. ఇకముందు రమేష్ ఇంతకన్నా రిటర్న్ పైన ఉత్సాహంతో పార్టీతో పాటు సమాజానికి సేవ చేస్తూ అదే విధంగా ఫిలిం బోర్డు మెంబర్గా మంచి చిత్రాలను ఆదరణ లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత వారి పైన ఉందని తెలియజేస్తూ, ఫిలింబోర్డు సెన్సార్ సభ్యుడిగా ఉత్తమ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నాం. పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని రాజేందర్, బీసీ నాయకులు ఇప్పకాయల సాగర్, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షులు హుజరాబాద్ డివిజన్ మార్త రవీందర్, కుడికాల ప్రభాకర్, గాలి సమ్మయ్య, తాటి పాముల దేవేందర్, కెఆర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానపీఠ గ్రహీత, సాహితీ శిఖరం.. డాక్టర్ సి. నారాయణరెడ్డి 9వ వర్ధంతి

వేములవాడ ,ప్రతినిధి జూన్ 12 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ.. తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన విశ్వంభరుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సినారే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సినారే తెలుగు సాహిత్య మహారాజుగా నిలిచాడని జ్ఞానపీఠంపై విశ్వంభరుడుగా నింగికెగిశాడని సాహిత్య కారులు సినారే జ్ఞాపకాలను పదిల పరుచుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అత్యాధునికంగా సినారే స్మారక గ్రంథాలయం ఆయన అభిమానులు సాహిత్య కారులు హృదయాల్లో శాశ్వతంగా ఆయన జ్ఞాపకాలు ఉన్నాయని, సాహితీ కృషివలుడు జ్ఞానపీఠం ఎక్కిన డాక్టర్ సి.నారాయణరెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన అక్షరం పలకరిస్తుందని పాటలు మదిని తాకుతూనే ఉన్నాయని హన్మాజీపేట ముద్దుబిడ్డ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి 87 వసంతంలోకి అడుగుపెట్టే క్రమంలోనే జూన్ 12, 2017 లో అక్షర శిఖరమై నింగికెగిసి ఎనిమిదేళ్లు గడిచిపోయాయని సినారే తాను తిరిగి ఆడిన నేల రాజన్న సిరిసిల్ల జిల్లా, జ్ఞాపకాల్లో మిగిలిపోగా మానేరు ఇసుక దిన్నెలు మూల వాగులో ప్రవహించిన పాటలను సాహితీ ప్రియులు పాడుకుంటూనే ఉన్నారని సాహితీ వేత్తలు అభిమానులు, కవులు, రచయితలు సినారెతో ఉన్న అనుబంధాలను నెమరు వేసుకుంటున్నారని, సినారే అందుకున్న అవార్డులు సత్కారాలు ఎన్నో ఉన్నాయని అత్యుత్తమైన జ్ఞానపీఠం పైకి నిలువెత్తు అక్షరమై నిలిచాడని 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రాజ్యలక్ష్మి అవార్డు, సోవియట్ ల్యాండ్ అవార్డు, మరియు 1988లో అత్యున్నత జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం భారతీయ భాష పరిషత్ పురస్కారం రాజ్యలక్ష్మి అవార్డు ,పద్మభూషణ్ నంది, పురస్కారం మరియు అంబేద్కర్ నీరట్ విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్లను పొందారని వెన్నెల వాడ పత్రికకు సంపాదకత్వం వహించారని, వివిధ ప్రక్రియలలో 95 కి పైగా పుస్తకాలు రాయగా సినిమాలకు 3500 కు పైగా పాటలు రాశారని నేటి యువ సాహితీవేత్తలు సినారెను ఆదర్శంగా తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దురిసేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉద్యాన రైతులకు సర్కారు కీలక సూచన

## ఉద్యాన రైతులందరూ రైతు రిజిస్ట్రీలో చేరడం తప్పనిసరి

### జిల్లా అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ వెల్లడి

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):

పెద్దపల్లి జిల్లాలోని ఉద్యాన రైతులందరూ రైతు రిజిస్ట్రీలో తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నమోదు కార్యక్రమం జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వివరాలు నమోదు చేసుకోని రైతులు తమ సమీప మీ-సేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్ లేదా వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగునీటి వ్యవస్థలు, పండ్ల తోటలు, కూరగాయల సాగు వంటి పథకాల కింద అందజేసే రాయితీలు, ప్రోత్సాహకాలు పొందడానికి ఈ నమోదు తప్పనిసరి అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు అందించే ఆర్థిక సహాయం, ఇతర సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు రైతు రిజిస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జిల్లాలోని ఉద్యాన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్షర శాతం పెంచడం..

# 40 డేస్ గో టు విలేజ్ ప్రోగ్రాం

### నారాయణపురం




వేములవాడ, ప్రతినిధి జూన్ 11 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో గో టు విలేజ్ 40 డేస్ కార్యక్రమం లో భాగంగా,మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నారాయణపురం గ్రామంలో రాత్రి సమయంలో విద్యార్థుల తోటి కుల బాంధవులతో సమావేశం నిర్వహించి మాదిగలలో అక్షర శాతం పెంచడం కోసం 40 డేస్ గో టు విలేజ్ ప్రోగ్రాం సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ ఎంఎస్పి అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణ పలాలను అందిపుచ్చుకొని విద్య ఉద్యోగాల్లో ముందుకు రావాలి అని అన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం రోజున మాదిగ జాతి పెద్ద ఎత్తున పండగ జరుపుకోవాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్ తగ్గించి విద్య అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మే 25 నుండి ప్రారంభమై, ఈరోజు నియోజకవర్గం గ్రామ గ్రామాన మాదిగ బిడ్డలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అక్షర శాతం లో తీవ్రంగా వెనుకబడిన కులముగా ఉన్నారని అన్నారు. అందువల్ల మాదిగలకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షర శాతం పెంపొందించడం కోసం ప్రతి గ్రామాల్లో చైతన్య సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మన తెలంగాణ రాష్ట్రంలో మన మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ ఫలాలను ,మాదిగ బిడ్డలు మంచి చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు మొదలగు ఇబ్బందుల వల్ల మాదిగలు చదువుకు దూరం కావద్దని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న మాదిగలు అభివృద్ధి లోకి రావాలంటే చదువు ఒకటే మార్గం అని తెలియజేస్తున్నామని అన్నారు .ఉన్నత చదువుల కోసం అందుబాటులో ఉన్న అన్ని రకాల మార్గాలను ఉపయోగించుకుందాం, అని తెలిపారు 30 ఏళ్ల పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాలను అందుకొని ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వ ఉద్యోగంలో మాదిగ జాతి రాణించాలని కోరుతున్నాను.

# పాల కేంద్రం అధ్యక్షులుగా దళితులకు అవకాశం రాకుండా వివక్ష...

### పాల కేంద్రంలోనూ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలి..

### పాలకేంద్రం డైరెక్టర్ బోయిని అనిల్, చెంచాల మొగిలి ..



చిగురుమామిడి, జూన్ 12 ప్రజా ప్రతిభ

మండలంలోని రేకొండ గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా దశాబ్దాల కాలంగా దళితులకు అవకాశం రాకుండా కుట్రలు చేస్తున్నారని,దళితులు అంటేనే ఓటు బ్యాంకుగా చూస్తున్నారని పాల కేంద్రం డైరెక్టర్ బోయిని అనిల్ కుమార్, చెంచాల మొగులి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని కరీంనగర్ డెయిరీ ఎన్నికలు గురువారం నిర్వహించగా అందులో దళితులు అధ్యక్షులుగా కొనసాగేందుకు వీలు లేదన్నట్లుగా అవమానపరిచేలా అగౌరవపరిచే విధంగా వ్యవహరించారని డైరెక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ పాల కేంద్రం ముందు నిరసన దిగారు.గత కొన్ని ఏండ్లుగా పాల కేంద్రంలో దళితుల పట్ల ఇదే వివక్ష కొనసాగుతుందని వారు ఆరోపించారు.మెజార్టీ గల డైరెక్టర్లను ఎంపిక చేసుకొని దళితులకు సంబంధించిన డైరెక్టర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు.పాల ఫ్యాట్ విషయంలో,నిధుల వినియోగంలో,బోనస్ పంపిణీలో పాల కేంద్రంలో చాలా అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఇదంతా తెలిసిన పాల కేంద్రం సూపర్వైజర్ సీతా రవి పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.పాల కేంద్రంను తనిఖీలు గాని పట్టించుకునే వారు లేకపోవడంతో,పాలకేంద్రంలో ఉన్న నిధులతో డైరక్టర్లు జల్సాలకు అలవాటు పడుతున్నారని అనిల్ ఆరోపించారు.పాల కేంద్రంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని వారు యజమాన్యాన్ని కోరారు.పాల కేంద్రంలో దళితులకు జరుగుతున్న వివక్షపై త్వరలోనే తమ నిర్ణయాలు వెల్లడిస్తామని చెప్పారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది

### అమ్మా, రేపు మీ ఇంటికి వస్తా అని చెప్పి మాట నిలబెట్టుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

### 33వ డివిజన్‌లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం జూన్ 12 (ప్రజా ప్రతిభ)

ఎన్టిపిసి లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ లో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు నిన్న ఎమ్మెల్యేను కలిసి తన నివాస పరిస్థితిని వివరించిన ఓ వృద్ధ మహిళకు, "అమ్మా.. రేపు మీ ఇంటికి వస్తా" అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, చెప్పినట్లుగానే ఆమె ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. పూరి గుడిసెలో నివాసం ఉంటున్న ఆమె కష్టాలను స్వయంగా చూసిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూర చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తాను. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం నా బాధ్యత. పేదల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతరం పనిచేస్తాను" అని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంథని సీఐగా బుద్దే స్వామి నియామకం

**ప్రస్తుత సీఐ బొల్లెపల్లి రాజు బదిలీ**

**మల్టీ జోన్-1 ఐజీపీ సంపత్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు**

మంథని ప్రతినిధి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):



మంథని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా (సీఐ) బుద్దే స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మల్టీ జోన్-1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ) సంపత్ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం బదిలీల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న బుద్దే స్వామిని రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంథని సర్కిల్‌కు బదిలీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ప్రస్తుత సీఐ బొల్లెపల్లి రాజును బదిలీ చేస్తూ, హైదరాబాద్‌లోని మల్టీ జోన్-1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఈ బదిలీలు జరిగినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన సీఐ బుద్దే స్వామి త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి



పెన్ పహాడ్, జూన్ 12(ప్రజా ప్రతిభ):

మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని మండల విద్యాధికారి ఎన్. రవి అన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన అధ్యక్షతన శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వంట ఏజెన్సీలు మెనూ ప్రకారం భోజనం తయారు చేసి విద్యార్థులకు రుచికరంగా, శుభ్రంగా అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యమైనవిగా, తాజాగా ఉండేలా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆహారాన్ని తయారు చేయాలని తెలిపారు. అలాగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదు, మధ్యాహ్న భోజన స్టాక్ రిజిస్టర్, క్వాలిటీ మెయింటెనెన్స్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లులను సకాలంలో ఆన్‌లైన్ చేసి ఎంఈఓ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్త్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రవీంద్రబాబు, రిసోర్స్ పర్సన్ భద్రారెడ్డి, సీఆర్పీలు వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర సంచుల వినియోగంపై అవగాహన

**- పర్యావరణ పరిరక్షణకు ముందడుగు**







ములుగు జిల్లా ప్రతినిధి,/ జూన్ 12:( ప్రజా ప్రతిభ )



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో "వస్త్ర సంచులు మరియు పునర్వినియోగ పాత్రల ప్రోత్సాహం" కార్యక్రమం ములుగు జిల్లాలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ), మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా వస్త్ర సంచుల వినియోగం అవసరాన్ని ప్రజలకు వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలను నివారించేందుకు ప్రజలు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులను వినియోగించాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి శ్రీమతి వి. అరుణ దేవి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ ఴ నోడల్ అధికారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం మరియు జిల్లా కార్మిక శాఖ సహకారంతో వ్యాపారులు, దుకాణదారులు, వినియోగదారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు వస్త్ర సంచులను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పట్టాల పంపిణీతో భావితరాలకు శాశ్వత భూ హక్కులు

**- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.**

**- ప్రత్యేక ప్రజా దర్బార్ ద్వారా గ్రామాలకే ప్రభుత్వ సేవలు.**

**- భూమి,ఇండ్ల, పెన్షన్లు, సాగునీటి సమస్యలకు వేగవంత పరిష్కారం.**

**:: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా ప్రతినిధి,/ జూన్ 12( ప్రజా ప్రతిభ)



రామచంద్రపూర్ భూములకు పట్టాల పంపిణీ ద్వారా భావితరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించనున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మల్లంపల్లి మండలంలోని గిత్తూర్ తండా, కొడిశాలకుంట, ముద్దునూరు తండా, రామచంద్రపూర్, భూపాల్‌నగర్, శివతండ గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజల నుంచి మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రత్యేకంగా రామచంద్రపూర్ గ్రామ పరిధిలో సుమారు 10,600 ఎకరాల భూములకు సంబంధించిన 30 నుంచి 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. భూముల సమస్యల పరిష్కారంతో పాటు రైతులకు పూర్తి స్థాయిలో వ్యవసాయ భరోసా కల్పించేందుకు రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించే ప్రత్యేక ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తోందని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇళ్లులేని నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు మొదటి విడతలో ములుగు నియోజకవర్గానికి 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రెండో విడతలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళు అందించేలా కార్యాచరణ కొనసాగుతోందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సామాజిక భద్రతలో భాగంగా అర్హులైన వారికి త్వరలోనే నూతన పెన్షన్లు మంజూరు చేసి ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, మహిళా సంఘాలకు విశిష్ట గౌరవం కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో మరింతగా ఎదగడానికి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న గోదాములు మహిళా సంఘాల వీవో భవనాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రభుత్వమే గ్రామాలకు వెళ్లి సమస్యలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారం చూపించే విధానాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రధానంగా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూ సమస్యలు, గ్రామస్థాయి స్థానిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఈ నాలుగు ప్రధాన విభాగాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రామాణిక ఫార్మాట్ రూపొందించామని, ఫిర్యాదుదారులు సంబంధిత అంశంపై వివరాలు నమోదు చేసిన వెంటనే ఎంపీడీఓ, ఎంపీఓ, తహసీల్దార్ స్థాయిలో పరిశీలన చేపడతామని చెప్పారు. జిల్లా స్థాయిలో పరిష్కారం సాధ్యమైతే వెంటనే చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అవసరమైతే సంబంధిత శాఖల ప్రధాన కార్యాలయాలకు పంపించి త్వరితగతిన పరిష్కరి ంచే చర్యలు చేపడతామని తెలిపారు. అంతకుముందు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ పరిధిలోని యేసునగర్‌లో సీఆర్ఆర్ 2025-26 నిధులతో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి దుర్గామాత ఆలయం వరకు రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, అలాగే డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన దుర్గామాత దేవాలయ కాంపౌండ్ వాల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్‌తో కలిసి మెగా శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. "అమ్మ మాట -- అంగన్‌వాడి బాట అంగన్ వాడీలో పిల్లలను నమోదు చేయండి, వారి



భవిష్యత్తుకు పునాది వేయండి" అనే నినాదంతో ములుగు ప్రాజెక్టు మల్లంపల్లి సెక్టార్ రామచంద్రపూర్ యేసునగర్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. రామచంద్రపూర్ ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం మంత్రి అనసూయ సీతక్క అంగన్‌వాడీ పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలి

**- పాఠశాలల పునఃప్రారంభానికి ముందే హాస్టళ్లలో పరిశుభ్రత, భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి.**

**- విద్యార్థుల భద్రత కోసం మెగా శానిటేషన్ కార్యక్రమం.**

**- డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.**

**:: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 12 ( ప్రజా ప్రతిభ)

పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని, పాఠశాలల పునఃప్రారంభానికి ముందే హాస్టళ్లలో పరిశుభ్రత, భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, విద్యార్థుల భద్రత కోసం మెగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో నిర్వహించిన శానిటేషన్ డ్రైవ్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి పాల్గొని వసతి గృహంలోని గదులను పరిశీలించారు. అనంతరం ములుగు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి క్రిటికల్ కేర్ విభాగము లోని,డయాలసిస్ యూనిట్,ఎమర్జెన్సీ వార్డు లను మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాల్లో మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలు, వసతి గృహాలకు చేరుకునే ముందు వసతి గదులు, తరగతి గదులు, వంటశాలలు, హాస్టళ్ల పరిసరాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవుల సమయంలో మూసివున్న భవనాల్లో పాములు, తేళ్లు, జెర్రులు వంటి ప్రమాదకర జీవులు చేరే అవకాశం ఉన్నందున పిల్లల భద్రత దృష్ట్యా స్కూల్ రీఓపెనింగ్‌కు ముందే ప్రత్యేక మెగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఈఓ, హాస్టల్ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మెగా శానిటేషన్ కార్యక్రమానికి అవసరమైన సూచనలు జారీ చేశామని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. పిల్లలు వచ్చిన తర్వాత ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తే విద్యార్థులకు మరింత సురక్షిత వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.

ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా నిర్మాణంలో ఉన్న డయాలసిస్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వికాస్ మీనా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, సూపరిండెంట్ చంద్రశేఖర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ,స్థానిక కాన్సిలర్లు,జిల్లా అధికారులు, వైద్యాధికారులు,కో ఆప్షన్ సభ్యులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన అండగా నిలుస్తుంది

పేదలకు గూడు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జీవితాల్లో కొత్త ఆశలకు నాంది.

గ్రామీణ పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 12 ( ప్రజా ప్రతినిధి )

ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని, పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామీణ పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నామని, గ్రామీణ నిరుపేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం మల్లంపల్లి మండలంలోని ముద్దునూరు తండ గ్రామంలో రూ.1 కోటి వ్యయంతో 30 ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరు, శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముద్దునూరు తండ గ్రామంలో మొదటి విడతలో 6 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో పైలట్ ప్రాజెక్టు కింద 24 ఇండ్లను ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే నూతన పెన్షన్ల పంపిణీ కూడా చేపడతామని తెలిపారు. స్థానిక అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి మహిళ తప్పనిసరిగా మహిళా సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని, మహిళా సంఘాల ద్వారా మహిళలకు అనేక ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళలు సంఘాల్లో చేరితే ఇంట్లోనే ఒక బ్యాంక్ ఉన్నట్టేనని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చిన మంత్రి, ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు, నాణ్యమైన విద్య, మెరుగైన ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో అందిన దరఖాస్తులను పరిశీలించి, వెరిఫికేషన్ అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి., ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాలికంఠ శంకర్‌కు గులాబీ జెండాతో ఘన నివాళి

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 12:( ప్రజా ప్రతిభ )



రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలికంఠ శంకర్ భౌతికకాయానికి బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు. ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదికి చేరుకున్న లక్ష్మణ్ బాబు, మాలికంఠ శంకర్ భౌతికకాయానికి భావపూర్వక అంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఉన్న శంకర్ కుమారుడు, కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తర్వాత శంకర్ స్వగ్రామమైన రాజుపేటలోని నివాసానికి చేరుకున్న లక్ష్మణ్ బాబు, భౌతికదేహానికి బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను కప్పి పార్టీ తరఫున ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ బలోపేతం వరకు మాలికంఠ శంకర్ అందించిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. నిబద్ధత గల ఉద్యమకారుడిని కోల్పోవడం పార్టీకి, ప్రాంతానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, తెలంగాణ ఉద్యమకారులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మాలికంఠ శంకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





# ఇంచర్లలో మహిళా సమాఖ్య భవన్ నిర్మాణ పనులకు శ్రీకారం

## గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్

ములుగు జిల్లా ప్రతినిధి/, జూన్ 12:( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు రఘు అయ్యగారి వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతిలో ముగ్గు పోసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు కుటీర పరిశ్రమల కోసం యంత్రాలు, బస్సుల వంటి వాహనాలు అందించడంతో పాటు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి మహిళలు స్వయం ఉపాధితో కుటుంబానికి దిక్సూచిగా నిలబడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుకు సాగాలని సూచించారు. గతంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. నేడు భవన నిర్మాణ పనులు ప్రారంభించడం గ్రామ మహిళల సాధికారత దిశగా ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి అశోక్, వార్డు సభ్యులు మనోహర్, లక్ష్మణ్, రోజా రాణి, ముంజ రజిత, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వేముల సమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదాసు శీను, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ మట్టేవాడ తిరుపతి, డీఈ, ఏఈ అధికారులు, సీసీ విజయలక్ష్మి, సీఏలు మాదాసు సునీత, మోర రమ, వివో సంఘాల అధ్యక్షురాళ్లు దావు అనూష, మట్టేవాడ శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ చింతిరెడ్డి జలజ, వివిధ మహిళా సంఘాల నాయకురాళ్లు, గ్రామపంచాయతీ కారోబార్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## వెంకటాపూర్ ఉపసర్పంచ్‌ల ఫోరం

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



వెంకటాపూర్,( రామప్ప) జూన్ 12:( ప్రజా ప్రతిభ )

వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల ఉపసర్పంచ్‌ల సమావేశం ములుగు జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అన్నబోయిన రాజు (వెంకటాపూర్), ఉపాధ్యక్షుడిగా మోరె లింగస్వామి (నల్లగుంట), ప్రధాన కార్యదర్శిగా పాడ్య రాజు (మల్లయ్యపల్లి), ప్రచార కార్యదర్శిగా జొన్నల రమ్య రమేష్ (లక్ష్మీపురం), అధికార ప్రతినిధిగా తవిటి లావణ్య కుమారస్వామి (రాజేశ్వర్‌రావుపల్లి) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జంబుల రాజమణి (బూర్గుపేట), పులి నర్సయ్య (ఎల్లారెడ్డిపల్లి), కొండం తిరుపతి (లక్ష్మీందేవిపేట)లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు చింతం ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రాజ్ కుమార్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల ఉపసర్పంచ్‌లు హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సమావేశంలో ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి మరియు స్థానిక సంస్థల బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. నూతన కమిటీ గ్రామ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మల్లంపల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభం

## - మెగా శానిటేషన్ డ్రైవ్‌లో మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రతినిధి/, జూన్ 12:( ప్రజా ప్రతిభ)

మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామ పరిధిలోని యేసు నగర్‌లో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శుక్రవారం ప్రారంభించారు. సీఆర్ఆర్ 2025-26 నిధులతో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి దుర్గామాత ఆలయం వరకు రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, అలాగే రూ.10 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయ కాంపౌండ్ వాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులు గ్రామ ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడేందుకు దోహదపడతాయని తెలిపారు. అనంతరం కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నిర్వహించిన మెగా శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ వికాస్ మీనా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దొంతి స్వరూప, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొడవలు వద్దు - రాజీతో సమస్యలకు పరిష్కారం

## పస్రా ఎస్ఐ తాజుద్దీన్

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 12:( ప్రజా ప్రతిభ)



వివాదాలు పెంచుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, పరస్పర అవగాహనతో రాజీకి వస్తే వెంటనే పరిష్కారం సాధ్యమవుతుందని పస్రా ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. "గొడవలు వద్దు... రాజీలు ముద్దు" అనే సందేశంతో ప్రజలు శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జూన్ 10 నుంచి జూన్ 20 వరకు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్న చిన్న వివాదాలు, కోర్టు కేసులు సంవత్సరాల తరబడి కొనసాగకుండా రాజీ మార్గంలో త్వరగా, ఉచితంగా పరిష్కరించుకునేందుకు ఇది మంచి అవకాశం అని వివరించారు. లోక్ అదాలత్ ద్వారా పోలీసు కేసులు, చిన్న అపరాధాలు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, రాజీపడదగిన నేరాలు, ఆస్తి వివాదాలు, వినియోగదారుల ఫిర్యాదులు వంటి అనేక కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులు, పరస్పర గొడవల కేసులు, కొన్ని రకాల చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, చిన్నచిన్న దొంగతనం కేసులు తదితర రాజీపడదగిన కేసులను ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో క్లోజ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. కేసులు ఉన్న వ్యక్తులు లేదా వారికి తెలిసిన వారి కేసులను రాజీ ద్వారా ముగించుకోవాలనుకునే వారు ఫిర్యాదుదారులు, సంబంధిత వ్యక్తులు తమ ఆధార్ కార్డులతో స్థానిక కోర్టులు లేదా పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని పస్రా ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు. ప్రజలు కోర్టు చుట్టూ తిరగకుండా సత్వర న్యాయం పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శనివారం
జూన్ 13, 2026

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి





నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డిల నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లపల్లి గ్రామం అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి సర్పంచ్ , మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్రెడ్డిలు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించే కేంద్రాలుగా ఇవి ఎంతో కీలకమని తెలిపారు. భవన నిర్మాణంతో పిల్లలకు సురక్షిత వాతావరణం మెరుగైన సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి రామకృష్ణ, పీ.ఆర్.ఏఈ సురేందర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ అందోజు శ్రీనివాస చారి, వార్డు సభ్యులు ధన్సింగ్ నాయక్, కట్ట పద్మమ్మ, అల్లె నరేష్, కొమ్ము వెంకటయ్య, పోలే అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ విజేదర్ రెడ్డి, నాయకులు పగడాల వెంకటేష్, కొమ్ము రవి, పకాడి రామస్వామి, పకాడి అంజయ్య, పోలే రంగయ్య, శ్యామ్ , సిబ్బంది పరమేశ్వర్, బుజ్జా నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండలంలోని సర్పంచులు, ఎమ్మార్వో కార్తీక్ కుమార్,ఎంపీడీవో ఈసం కృష్ణయ్య మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు.కార్యక్రమంలో సర్పంచులు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనుల అవసరాలు మరియు ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఎమ్మెల్యే శ్రద్ధగా స్వీకరించి, ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తగిన విధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

దళిత బంధు పథకం కింద రెండో విడత నిధులను వెంటనే 279 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ ఈరోజు ఒక ప్రయివేట్ పంక్షన్ హల్ లో విద్యా కమిటీ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ గారిని కలవడం జరిగింది. లబ్ధిదారులు రెండో విడత కోసం ఎదురుచూస్తున్నారు. నిధులు ఆలస్యం కావడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రెండో విడత నిధులు విడుదల చేసి దళితుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరడమైనది.వెంకటేష్ గారు సానుకూలంగా స్పందించి, ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు త్వరగా విడుదల అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుశంకర్ గోకారం వంకేశ్వరం రమేష్, జేపల్లిబండపల్లి నాగార్జున, జేపల్లి రవి కిరణ్,జేపల్లిమల్లేష్, జేపల్లిచంద్రశేఖర్, చారకొండ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా డ్రగ్స్ నియంత్రణలో నెంబర్ వన్ చేస్తాం!

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలకు ఏకంకండి!

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రగ్స్ నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో భారీ స్థాయిలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొత్తకోట గాంధీ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అతిథులు, ఏటీఆర్ కన్వెన్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలందరితో కలిసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక, బాల్య వివాహాల నిర్మూలన అవగాహన పోస్టర్లను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ బారిన పడి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈగల్ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. డ్రగ్స్ అనే సామాజిక రుగ్మతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వనపర్తి జిల్లాను సంపూర్ణ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ..నేటి యువతే రేపటి భారతదేశానికి బలమైన పునాది అని, అలాంటి యువశక్తి మాదకద్రవ్యాల బారిన పడటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, కుటుంబ వ్యవస్థ, సమాజం మరియు దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు క్షణిక ఆనందాన్ని కలిగించినప్పటికీ, అవి జీవితాంతం బాధలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు మరియు నేరప్రవృత్తులకు దారితీస్తాయని తెలిపారు. విద్యార్థులు, యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు.డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, గుంపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే 1908 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ, గ్రామం, కాలనీలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతర చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో చదివి ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిని ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ సునీత పల్లవి, మార్కెట్ యార్డ్



చైర్మన్ ప్రశాంత్, తో పాటు ఆత్మకూర్ సిఐ శివకుమార్, ఆత్మకూరు ఎస్సై జయన్న, పానగల్ ఎస్సై కురుమయ్య పెబ్బేర్ ఎస్సై వెంకటేష్ గౌడ్ , వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్ , వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర, కొత్తకోట ఎస్సై మదనాపూర్ ఎస్సై జగదీష్, వనపర్తి రూరల్ ఎస్సై రిషికేష్, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘనపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

### విధులకు గైర్హాజరైన 8 మంది

## అంగన్‌వాడీ సిబ్బంది సేవల రద్దు

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

అచ్చంపేట, బల్మూర్, కొల్లాపూర్ ప్రాజెక్టుల్లో శాఖాపరమైన చర్యలుజి.ఓ.ఎంఎస్. నెం.14 నిబంధనల మేరకు కలెక్టర్ ఆదేశాలుఅనుమతి లేకుండా దీర్ఘకాలం విధులకు దూరంగా ఉన్న సిబ్బందిపై చర్యలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు2023 ఫిబ్రవరి నుంచి 2026 జనవరి వరకు గైర్హాజరు రికార్డులు వెలుగులోకిఅధికారుల విచారణ అనంతరం సేవల రద్దుకు ఆమోదంఅచ్చంపేట ప్రాజెక్టులో ఇద్దరు అంగన్‌వాడీ సిబ్బంది తొలగింపుబల్మూర్ ప్రాజెక్టులో ఇద్దరు సిబ్బందిపై వేటుకొల్లాపూర్ ప్రాజెక్టులో నలుగురు సిబ్బంది సేవల రద్దువిధుల పట్ల నిర్లక్ష్యానికి ఉపేక్ష ఉండదన్న కలెక్టర్ హెచ్చరికప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యంఅన్ని శాఖల ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచనక్రమశిక్షణా ఉల్లంఘనలపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు తప్పవుజిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కీలక ప్రకటన చేశారు





dt.23/05/2015.Dept for WCD & Senior citizens (Schemes) for unauthorized absence of duties.

The details of AWTs & AWHs long absconding to duties in the District are as follows.

| Sl.No | Name of the Project | Name of the Individual | AWT / AWH | Place of Working | Employee ID No | Date from which absconding | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Achampet | G.Venkatamma | AWT | Achampet-V | 114010005 | 20/01/2026 | |
| 2 | Achampet | S.Aruna | AWT | Amrabad-II | 114010074 | 06/05/2024 | |
| 3 | Balmoor | G.Sulthanamma | AWH | Veltoor-II | 314200031 | 01/02/2023 | |
| 4 | Balmoor | J.Mahalaxmi | AWH | Vallabhapoor | 628020015 | 06/06/2024 | |
| 5 | Kollapur | C.Padmavathi | AWT | Chinnakarpamula | 114170165 | 07/05/2024 | |
| 6 | Kollapur | Niranjanbee | AWT | Thirunampally | 114170190 | 17/10/2024 | |
| 7 | Kollapur | Kashamma | AWH | Chennapuraopally | 314170175 | 05/02/2025 | |
| 8 | Kollapur | Darji.Bakkamma | AWH | Patha Yaptla | 314170149 | 09/03/2025 | |

The above individuals are eligible for termination of services since they are long absconding to duties and these posts of AWTs & AWHs may be notified for fresh recruitment after termination of their services.

Submitted for approval of Termination of due above AWTs / AWHs.

GOMS No 14.pdf
achampet 5th venkatamma.pdf
amrabad 2 nd aruna.pdf
Padma Niranjan bee Kashamma bakkamma KLPR project.pdf
Vallabhapoor J. Mahalaxmi AWH.pdf

05/06/2026 12:38 PM

K RAJESHWARI
DISTRICT WELFARE OFFICER

# ది అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ

### డిస్టిక్ కో ఆర్డినేటర్ గా బ్రహ్మశ్రీ అండోజు శ్రీనివాస చారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ అండోజు శ్రీనివాస చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ



సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. వారు మరింతగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని భావించి ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు అభినందనలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి సర్పంచ్ అన్వర్ పాషా ఆర్థిక సాయం.!

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 12 (ప్రజా ప్రతిభ) :-

వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి వెంకటయ్య శుక్రవారం సాయంత్రం ఆకాల మరణం చేందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ మహ్మద్ అన్వర్ ఫాషా మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోగు రాములమ్మ లింగమయ్య, మరియు వార్డు సభ్యులు వట్టెపు అల్లాజి,అకిమోనీ మల్లేష్ , మహ్మద్ జావీద్ , మాజీ ఉపసర్పంచ్ మల్లేపాకుల లక్ష్మయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేపాకుల శేఖర్, మహ్మద్ రహీం ,మైలా సుధాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ముడి లక్ష్మణ్,మల్లేపాకుల లాజర్ ,ఎం డి జహంగీర్,కార్యదర్శి దేవదానం,అధికార ప్రతినిధి జోగు ప్రశాంత్ నాయకులు పబ్బు చిన్న, జోగు అంజయ్య, జోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో

# విజయవంతమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

### చికిత్స అనంతరం పూర్తిగా కోలుకుని రోగి డిశ్చార్జ్.

### ఆధునిక వైద్య సదుపాయాలతో కార్పొరేట్ స్థాయి సేవలు అందిస్తున్న ఆసుపత్రి.

మంచిర్యాల బ్యూరో జూన్ 12: (ప్రజా ప్రతిభ)



రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో మోకాలి మార్పిడి (నీ రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్స చేయించుకున్న తార పూర్తిగా కోలుకుని గురువారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. శస్త్రచికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడటంతో ప్రస్తుతం సౌకర్యవంతంగా నడవగలుగుతున్నారని వైద్యులు తెలిపారు. ఈ శస్త్రచికిత్సను డా. విక్రమ్, డా. నరేష్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. ఆర్థోపెడిక్ విభాగం, అనస్థీషియా బృందం, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపీ విభాగం సహా అన్ని వైద్య సిబ్బంది సమిష్టి కృషి, నిబద్ధతతో చికిత్స,శస్త్రచికిత్స అనంతర సంరక్షణ అందించినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం వైద్యులు, నర్సులు, ఫిజియోథెరపిస్టులు ఇతర సిబ్బందిని అభినందించింది. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వారి అంకితభావం ప్రశంసనీయమని పేర్కొంది. సింగరేణి యాజమాన్యం అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ప్రతి రోగి ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపింది. ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడానికి సహకరించిన సీఎంఓ డా. కిరణ్, ఏరియా జనరల్ మేనేజర్ ఎం. రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. డీవై సీఎంఓ (అడ్మిన్) మధుకుమార్ మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతో శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని, కార్మికులు ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం

### - మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి



కల్వకుర్తి / ఉర్కొండ జూన్ 12, ( ప్రజా ప్రతిభ ) ;

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలో జకినాలపల్లి గ్రామానికి చెందిన కంభంపాటి భాస్కర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి 60 వేల రూపాయల చెక్కును భాస్కర్ తండ్రి రామచంద్రయ్య కు మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి తోడుగా ఉంటుందనీ అన్నారు. సీఎం సహాయనిధి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి, మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ూ

# మందమర్రి సివిల్ విభాగంలో బదిలీలు

### - ఎస్.ఈ. శ్రీధర్‌కు వీడ్కోలు,

### డీ.జీ.ఎం సివిల్ షేక్ మదీనా బాషాకు ఘన స్వాగతం

మంచిర్యాల బ్యూరో జూన్ 12 (ప్రజా ప్రతిభ)



మందమర్రి సింగరేణి ఏరియా సివిల్ విభాగంలో బదిలీల నేపథ్యంలో స్థానిక సింగరేణి కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు స్వాగత వేడుకలు నిర్వహించారు. మందమర్రి ఏరియా సివిల్ ఎస్.ఈ గా విధులు నిర్వహించి, బెల్లంపల్లి ఏరియాకు బదిలీ అయిన శ్రీధర్ కి తోటి అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. అదేవిధంగా, బెల్లంపల్లి నుండి మందమర్రి ఏరియాకు బదిలీపై వచ్చిన నూతన సివిల్ డీ.జీ.ఎం షేక్ మదీనా బాషా కి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో అధికారులు మాట్లాడుతూ... బెల్లంపల్లికి బదిలీపై వెళ్తున్న ఎస్.ఈ. శ్రీధర్ మందమర్రి ఏరియాలో అందించిన సేవలను కొనియాడారు. ఆయన తన విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేసి ఏరియా అభివృద్ధికి తోడ్పడ్డారని అభినందించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీ.జీ.ఎం సివిల్ షేక్ మదీనా బాషా ఆధ్వర్యంలో మందమర్రి సివిల్ విభాగం మరింత ప్రగతి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఇంజనీర్ (ఈ ఞ ఎం ) బాలాజీ భగవతి జా, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, ఏజీఎం (ఎఫ్ ఞ ఏ ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, మరియు మందమర్రి ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులు (హెచ్ ఓ డీ లు ), సివిల్ విభాగానికి చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బదిలీ అయిన అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో

### ట్రేస్ చేసిన మూడు మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

### బాధితులకు ఫోన్లను అప్పగించిన రామకృష్ణపూర్ పోలీసులు

### మొబైల్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచన




మంచిర్యాల బ్యూరో జూన్ 12: (ప్రజా ప్రతిభ)

రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో పోలీసులు గుర్తించి, వాటిని సంబంధిత యజమానులకు శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అందజేయడంతో వారు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలాగే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేయించుకోవాలని సూచించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీధర్, అఖిల్ రెడ్డి, రమ్యశ్రీతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ తాగునీటి సమస్యపై అధికారులతో చర్చించిన

### నిర్మాణంలో వాటర్ ట్యాంక్ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని,

### మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఇప్పటివరకు ప్రారంభించకపోవడంతో, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు తాగునీటి సరఫరా మెరుగుపడేందుకు ఈ వాటర్ ట్యాంక్‌ను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుండా పోతురాజు జకీర్ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్ పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు త్వరలోనే వాటర్ ట్యాంక్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మైనర్లకు పొగాకు ఉత్పత్తుల విక్రయంపై ప్రత్యేక తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.











మహబూబాబాద్ జూన్ 12 ప్రజా ప్రతిభ

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఆదేశాల మేరకు, కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్లకు పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని అరికట్టేందుకు ప్రత్యేక డికాయ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రూరల్ ఆధ్వర్యంలో, ఎస్ఐ కురవి సిబ్బందితో కలిసి కురవి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా 2 పాన్ షాపులు, 6 టీ స్టాళ్లు, 21 కిరాణా దుకాణాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా మైనర్లకు సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సంబంధిత దుకాణ యజమానులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అదేవిధంగా, భవిష్యత్తులో మైనర్లకు సిగరెట్లు, గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులకు హెచ్చరించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మైనర్లకు పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.

## గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)



భారత ప్రభుత్వం తెలంగాణ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు గ్యాస్ (ఎల్పిజి)వినియోగదారులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను 30 జూన్ 2026 లోపు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని మహబూబాబాద్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ బోనగిరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండి ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సబ్సిడీ సౌకర్యాలలో అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం మహబూబాబాద్ గ్యాస్ ఏజెన్సీలో ప్రత్యేక ఈ-కేవైసీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు తమ ఆధార్ కార్డు మరియు నమోదు చేసిన మొబైల్ నంబర్‌తో ఏజెన్సీ కార్యాలయానికి వచ్చి ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా, గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఏజెన్సీ డెలివరీ సిబ్బంది కూడా వినియోగదారుల వద్దకే వెళ్లి ఈ-కేవైసీ ప్రక్రియను నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని గ్యాస్ వినియోగదారులు గడువులోపు ఈ-కేవైసీ పూర్తి చేసి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నిరంతరంగా పొందాలని బోనగిరి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

Praja Pratibha Telugu Daily

www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com

శనివారం
జూన్ 13, 2026

## మల్యాల ప్రాథమిక సహకార

# సంఘంను పునః ప్రారంభించాలి

**డిసిఓ విజయకుమారి కలిసిన.**

**సిపిఐ నాయకులు తండా సందీప్ భానోత్ లింగ్య నాయక్.**



మహబూబాబాద్ జూన్ 12( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ ని తక్షణమే పునః ప్రారంభించాలని డిసిఓ ని కలిసిన సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ మండల సహాయ కార్యదర్శి బానోత్ లింగ్యనాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్యాల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ ని పునః ప్రారంభించి అక్కడి రైతులను ఆదుకోవాలని అన్నారు కొంత మంది దళారుల చేతిలో రైతులు మోసపోయారు రైతులను ఆదుకోవాలని బాధ్యత సహకార సంఘం అధికారులపై ఎంతైనా ఉందని అన్నారు మల్యాల గ్రామంలో సహకారసంఘం తీసివేయడంతో అక్కడ వేలాది మంది రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రైతులకు న్యాయం జరిగేలా చూసి సొసైటీ ని పునః ప్రారంభించాలని అన్నారు.

## చికెన్ షాప్ యజమానులతో

# పందుల పెంపకం దారులతో సమావేశం

## ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

## మున్సిపల్ కమిషనర్ వినోద్





మహబూబాబాద్ జూన్ 12(ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం చికెన్ షాపు యజమానులతో మరియు పందుల పెంపకం దారులతో సమావేశం నిర్వహించిన,మున్సిపల్ కమీషనర్ వినోద్ కుమార్ ఈ సందర్భంగా కమీషనర్ చికెన్ షాపు యజమానులతో మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలు రోడ్ల వెంట కాలువల్లో వేయకూడదని,షాపుల వద్ద దుర్వాసన రాకుండా చూసుకోవాలని,కాలువలపై షాపులు పెట్టకూడదని మరియు ప్లాస్టిక్ కవర్లు నిషేధించి స్టీల్ బాక్సులను వాడాలని కస్టమర్లను ఎంకరేజ్ చేయాలని, అలాగే ప్రతీ ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ నిబంధనలు అతిక్రంనిచించో జరిమానాలు విధిస్తామని అన్నారు.అలాగే పందుల పెంపకం దారులతో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడపడితే అక్కడ సంచరిస్తున్న పందులను తక్షణమే పట్టణం నుండి బయటికి తరలించాలని లేనిచో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుశావలి శానిటరీ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ శ్రీహరి సెక్షన్ క్లర్క్ శ్రీనివాస్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా

# ప్రమాణ స్వీకారం చేసిన నరసింహారావు

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా ఇటీవల ఎన్నిక అయిన మహబూబాబాద్ పట్టణ కేంద్ర నివాసి నాళ్ల లక్ష్మి లక్ష్మీనరసింహారావు హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయగా రాష్ట్ర అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణచే ఘనసత్కారం స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లిన మానుకోట ఆర్యవైశ్య ప్రముఖులు అతని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో నాళ్ల వీరన్న. భువనగిరి గిరిదర్ గుప్తా. జంగాల సదాశివుడు. ఇమ్మడి కృష్ణమూర్తి. మాశెట్టి రవికుమార్. భువనగిరి ప్రసాద్ కొండ్లె సూరయ్య వేణుగోపాల్. కొత్త సోమన్న. సోమ నాగన్న తదితరులు పాల్గొన్నారు

# బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ






మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ).

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ షేర్ ఎన్జీవో సంయుక్తంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కోర్టు ప్రాంగణం నుండి మొదలుపెట్టి తొర్రూర్ బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయం మీదుగా తిరిగి కోర్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. బాలలు బడికి- పెద్దలు పనికి, పలుగు పారా వద్దు- పలక బలపం ముద్దు వంటి నినాదాలుతో ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి మాట్లాడుతూ.. స్వర్గం బాల్యంలోనే ఉంది అనే కవులు రచయితల పోలికిలను బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం ద్వారా నిజం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నా హోటళ్లలోనో, ఇటుక బట్టీల్లోనో, ఇళ్లల్లోనో ఇంకా పిల్లలు మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ..బాలకార్మిక నిషేధ చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించినా అది నేరమని, అలా చేసిన వారికి జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా పడుతుందన్నారు.ప్రభుత్వ యంత్రాంగం న్యాయ సేవల సంస్థ మరియు ఎన్జీవోల అందరి సమన్వయమే ఈ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలదన్నారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ క్రాంతి కుమార్, టౌన్ సిఐ,ఎస్ఐలు, డోర్నకల్ సిడిపిఓ శ్రీలక్ష్మి, జే ఆర్ సి కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి శ్రావణి, షేర్ ఎన్జీవో ప్రతినిధులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారాలిగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ముఖాముఖి

# రసాయన ఎరువుల్ని వాడకం తగ్గించాలి

**నానో యూరియా నానో డిఏపి వాడకాన్ని పెంచాలి.**

**దిగుబడి పంటలు రైతులకు లాభసాటి.**

**ఫెర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే యూరియాను రైతులు కొనుగోలు చేయాలి.**

**జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర.**

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణంలోని శుక్రవారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయచంద్ర ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయనిక ఎరువులను వాడటంలో భూసారము లోపించి పంటల దిగుబడి తగ్గుతుందని తెలిపారు. యూరియా వాడకం తగ్గించాలని నానో యూరియా , నానో డీఏపి వాడకాన్ని పెంచాలని, జీలుగా , జనుము పల్లి పెసర లాంటి పచ్చి రొట్ట విత్తనాలను వేసి భూమిలో కలియ దున్నటంవలన భూసారం తిరిగి వంటల దిగబడి వస్తుందని తెలిపారు. రైతులకు యూరియా సరిపడా అందించడం జరుగుతుంది ఫెర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకుని రైతులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్ తిరుపతిరెడ్డి, సొసైటీ సీఈవో కే ప్రమోద్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

**బాల కార్మికుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి,**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ లో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, స్త్రీ శిశు సంక్షేమ,ఇంటర్మీడియట్ విద్యా శాఖ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ అంగన్వాడి ప్రాజెక్ట్ లు,అంగన్వాడి కేంద్రాలలోచదువుతున్న పిల్లల వివరాలు ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య పూర్తి సమచారం సిద్ధం చేయాలని, వచ్చే విద్యా సంవత్సరంలో 3 సం లోపు పిల్లల అడ్మిషన్లు పెంచాలని, వారికి రుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు వివరాలు సేకరించి సంబంధిత స్తానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చేర్పించి అడ్మిషన్లు పెంచాలని సూచించారు,ఇంటర్మీడియట్ పిల్లల విద్యా సామర్ధ్యాలు పెంచేందుకు ప్రతీ మాసం స్లిప్ టెస్టులు నిర్వహించాలని,కాలేజ్ లో మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే చేయాలని, భవనాలు స్థితిగతులను పరిశీలించాలని,నూతన భవనాలు మరిన్ని అదనపు తరగతి గదులు ఏవైనా మరమ్మతులకోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు,వసతి గృహాల నిర్వహణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు,రవాణా సౌకర్యం నిమిత్తం వివరాలు సేకరించి బస్ ల సమయపాలన ప్రకారం జిల్లాలో ఏర్పాట్లు చేయాలని,కాలేజ్ కి వచ్చి తరగతులకు గైహాజరైన వారి వివరాలను నమోదు చేసుకోవాలని, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు బారిన పడకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు,జిల్లాలోని (10 ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డుల నిర్వహణ ప్రిన్సిపల్ లో లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు, ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



# బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం నాయక్.**

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శుక్రవారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ అధ్యక్షతన పిఎంఆర్సి స్టాఫ్ అలాగే జిల్లా లోని అన్ని ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేట్ ఆఫీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య మెనూ ప్రకారం చక్కటి భోజనం అందించి వారి ఉజ్వాల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి నమోదు చేపించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం వందకు వందశాతం పదో తరగతి ఫలితాలు సాధించాలని అందుకు తగిన ప్రణాళికలు ఇప్పటినుంచే తయారు చేసుకోవాలని తెలిపారు.తదనంతరం ఈ మధ్య రిటైర్ అయిన బదిలీపై వెళ్లిన వారిని అందరి సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డి. రాములు, డిప్యూటీ డి ఐ ఓ డి. సారయ్య, జిసిడిఓ కె. విజయ, ఎస్ ఓ సి హెచ్. కొమ్మాలు , డిఆర్పి శ్రీకాంత్ , అకౌంటెంట్ జే.సుహాసిని , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాబు, వార్డెన్ బి. పద్మ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఎస్ సి ఆర్ పిలు పాల్గొన్నారు.






## గ్రామపంచాయతీ కార్మికులకుఆరు

# నెలలపెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

### కడుపు కాలి కదం తొక్కిన గ్రామపంచాయతీ కార్మికులు

### డిఆర్ఓ కు వినతి పత్రం .

మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

సిఐటియుఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు 500 మంది కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డిపిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించగా ,ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు మైనుద్దీన్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం లో 12790 గ్రామపంచాయతీలో సుమారు 53 వేలమంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు.గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మి కులు సేవలు అంది స్తున్నరు అటువంటి పారిశుధ్య కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన పనికి భద్రత పర్మినెంట్ కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు అని విమర్శించారు.మొదటి పిఆర్సిలో గ్రామపంచాయతీ కార్మికులు లేకపోవడం సోషనీయమన్నారు.రెండవ పిఆర్సి లోనైనా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని పాత కేటగిరీలను కొనసాగించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి. మట్టి ఖర్చుల పేరుతో 30 వేల రూపాయలు ఇవ్వాలని పంచాయతీ కార్మికులందరికీ 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొల్లం ఎల్లయ్య. జిల్లా ఉపాధ్యక్షుల కారం సురేషఙ మండల ప్రధాన కార్యదర్శి. తాడూరి శాంతి కుమార్. కందగట్ల యాకయ్య మండల అధ్యక్షుడు. బాబు .భక్తుల వెంకటయ్య దాస్ కుమార్ నాగేశ్వరరావు. ముదాకర్. శీను. హెచ్ వెంకన్న. రాములు. సురేష్. దస్తగిరి. లతీఫ్. తదితరులు పాల్గొన్నారు.





## లంచం తీసుకుంటూ ఏసీబీకి

# చిక్కిన నర్సింహులపేట ఎంపీడీవో,ఎంపీవో

### రూ. 45 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ అధికారులు

### మహబూబాబాద్ జిల్లాలో కలకలం రేపిన ఏసీబీ దాడులు

### నిందితుల అరెస్ట్.. వరంగల్ ఏసీబీ కోర్టుకు తరలింపు

తొర్రూర్, రూరల్, జూన్12, (ప్రజా ప్రతిభ):



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు జరిపిన దాడులు స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించాయి. ఒక లేఅవుట్ ప్రక్రియకు సంబంధించి లంచం డిమాండ్ చేసి, తీసుకుంటున్న నర్సింహులపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పెనుగొండ రాధిక, మండల పరిషత్ అధికారి (ఎంపిఓ) కె. యాకయ్యలతో పాటు ఎంపీడీవో వ్యక్తిగత సహాయకుడు/డ్రైవర్ సి. నాగార్జునను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.కేసు వివరాలుఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం పదమటిగూడెం గ్రామానికి చెందిన ఒక ఫిర్యాదుదారుడు తన భూమిలో లేఅవుట్ అభివృద్ధి పనుల నిమిత్తం 15.75 శాతం భాగాన్ని గ్రామ పంచాయతీకి భద్రతగా తాకట్టు పెట్టే ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రక్రియలో అనుకూలమైన నిర్ణయం తీసుకుని, పనులు సజావుగా సాగేలా చూడటానికి అధికారులు లంచం డిమాండ్ చేశారు.రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనంబాధితుడి ఫిర్యాదు మేరకు శుక్రవారం నర్సింహులపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు వ్యూహాత్మకంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లోఎంపీడీవో పెనుగొండ రాధిక రూ. 20,000 లంచం తీసుకుంటూ.. (ఈ నగదును ఆమె తన కుమారుడు/డ్రైవర్ అయిన నాగార్జున ద్వారా స్వీకరించినట్లు ఏసీబీ గుర్తించింది).ఎంపిఓ కె. యాకయ్య రూ. 25,000 లంచం తీసుకుంటూ అధికారులకు దొరికిపోయారు.గతంలో కూడా ఈ అధికారులు సదరు ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిందని ఏసీబీ అధికారులు తెలిపారు.కోర్టుకు నిందితులుపట్టుబడిన ముగ్గురు నిందితులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వరంగల్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుపై ప్రస్తుతం లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.ఏసీబీ అధికారుల విజ్ఞప్తి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ అధికారి అయినా, సిబ్బంది అయినా పనుల కోసం లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు సహకరించాలని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కొత్తపేట గ్రంధాలయ భవనాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు..

### -భవన మరమ్మతులు,అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తాం..

### -యువత,విద్యార్థులకు లైబ్రరీ ఉపయోగకరంగా మారే విధంగా కృషి చేస్తాం.

### -సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్..





బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 12.

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంధాలయ భవనాన్ని అభివృద్ధి చేసి, గ్రామ యువతకు మరియు విద్యార్థులకు ఉపయోగపడేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు వెంటనే స్పందించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డి సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులను పంపగా వారు శుక్రవారం గ్రంధాలయ భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.భవన మరమ్మతులు,అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన,పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు చేపట్టాల్సిన పనులను పరిశీలించి, త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామంలోని యువత, విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా మారే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, తుంగతుర్తి మోహన్ రావు,పంచాయతీ సెక్రటరీ జక్కి రఘువీర్,గట్టు చేతన్ సాయి గౌడ్,తోటపల్లి ప్రవీణ్,షేక్ పాషా,గుడ్డురి సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కోసం

# రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ ప్రారంభం










మహబూబాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్తి కార్డెన్ లో యువతి యువకుల ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఏర్పాటు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి,నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత రాకేష్ రెడ్డి ఈ -క్లాసెస్ యాప్ ను మహబూబాబాద్ లో మాజీమంత్రి సత్యవతిరాథోడ్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీఎంపీ మాలోత్ కవిత, మాజీఎమ్మెల్యే శంకర్ నాయక్,డిఎస్ఎఫ్ఐ జాతీయధ్యక్షుడు డాక్టర్ వివేక్, మహబూబాబాద్ జిల్లాపరిషత్ మాజీ చైర్ పర్సన్ బిందు, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి, తదితరుల చేతుల మీదుగా విడుదల చేసారు.

# పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు మొండి వైఖరి వీడి చర్చలకు రావాలి

### -ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ డిమాండ్.




బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్12.




పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు వందలాది మంది బయ్యారం సంత రోడ్డు నుంచి గాంధీ సెంటరు మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు కార్మికులు భారీగా ర్యాలీ వచ్చి ప్రదర్శన నిర్వహించారు.మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో నుంచి వచ్చిన పెంకు కార్మికులను ఉద్దేశించి.. సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ పెంకు కార్మికులకు సరైన వేతనాలు లేక పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించాలని పెంకు యాజమాన్యాలను కోరారు. ఇప్పటికైనా పెంకు యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఎండలకు మగ్గిపోతూ12 గంటలపాటు కష్టపడి పనిచేసినా వారికి అందే వేతనం రూ.300 నుంచి రూ.350 మాత్రమే.చాలా కాలంగా పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేస్తున్నా పెంకు ఫ్యాక్టరీల యాజమాన్యాలు స్పందించకపోవడంతో సమ్మెబాట పట్టామని అన్నారు. ఇల్లెందు, బయ్యారం మండలాల పరిధిలో ఉన్న 11 పెంకు ఫ్యాక్టరీలలో దాదాపు 40 ఏళ్లుగా 128 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉదయం 6 గంటలకు ఫ్యాక్టరీకి పనికి వచ్చిన కార్మికులు సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తే.. రూ.300 నుంచి రూ.350 వరకు వారికి రోజువారీ వేతనం అందుతుంది. దీంతో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమ్మె నోటీసులు సైతం ఇచ్చారు. అయినా యాజమాన్యాలు స్పందించకపోవడంతో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సమ్మెకు దిగారు.యాజమాన్యాలు మొండి వైఖరి వీడి కార్మికుల గురించి ఆలోచించాలి.వెంటనే యాజమాన్యాలు కార్మికులను చర్చలకు పిలిచి,ఆమోదయోగ్యంగా వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.అనంతరం స్థానిక తహశీల్దార్ నాగరాజుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వైబాగుల శ్రీను,ప్రధాన కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు,వంగూరి వెంకన్న,షేక్. పాషా,గణేష్,రవి,సనప పొమ్మయ్య,కోటక్క,సాంబ య్య,ఆదినారాయ ణ,లక్ష్మణ్,వూకే శివ,కవిత, కాంతమ్మ, రామ్ చందర్, మంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
శనివారం
జూన్ 13, 2026

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే రైతులకు యూరియా

## -వ్యవసాయ అధికారి కే.రాజు



బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 12.

బయ్యారం మండలంలో 2026-27 సంవత్సరం ఖరీఫ్ పంట కాలానికి రైతులకు కావలసిన యూరియా నిలువలు అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సాగు రైతులకు యూరియా బుకింగ్ ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కంబాలపల్లి,బయ్యారం,లక్ష్మీపురం, గంధంపల్లి,ఉప్పలపాడు ప్రాథమిక సహకార సంఘ కేంద్రాలతో పాటు మండలంలోని కొత్తపేట,బయ్యారం ఆగ్రోస్ కేంద్రాలలో యూరియా నిలువలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.రైతులు తమ అవసరాలకు అనుగుణంగా సమీప కేంద్రాలలో యూరియా బుక్ చేసుకుని పొందవచ్చని తెలిపారు.యూరియా పంపిణీ పూర్తిగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే నిర్వహించబడుతుందని ఏ ఇతర విధానాలలో యూరియా పంపిణీ చేయడం జరగదని,రైతులు గమనించి వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు.యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఇతర ఇబ్బందులు ఎదురైనట్లయితే సంబంధిత విక్రయ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులు,వాలంటరీల ద్వారా తక్షణ సాయం పొందాలని కోరారు.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి

## రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించొద్దు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 12(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య ):

మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు ,మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించరూ.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, యువతలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో, ఆర్ అండ్ బి ఈ, ఈ వేణు, డీఎస్పీలు ,జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ద

# ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్..

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్

వికారాబాద్ జూన్ 12 (ప్రజా ప్రతిభ ):-

వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు అమ్మడం , అధిక ఫీజులు వసూలు చేయడం విధ్యార్థులకు కావాల్సిన నోట్ బుక్స్, పెన్సిల్ , యూనిఫామ్, షూ , స్టేషనరీ తదితర వస్తువులన్నీ స్కూల్ వాళ్లే అమ్మడం జరుగుతుంది వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు స్లోక ఇంటర్నేషనల్ స్కూల్ పర్మిషన్ లేకుండా స్కూల్ బిల్డింగ్ కంప్లీట్ కాకుండా అడ్మిషన్ చేసుకుంటూ లక్ష రూపాయలు ఫీజులు తీసుకుంటూ, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుస్తకలను సీజ్ చేయించడం జరిగింది. వెంటనే విద్యాధికారులు స్పందించి స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను విధ్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై మండల జిల్లా విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళనా కార్యక్రమాలూ చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, సంజు,అనిల్, పాండు, రెహాన్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు






# పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి

## మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,.

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 12(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో లోపాలు గుర్తించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, శుక్రవారం మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఫిర్యాదులను సక్రమంగా నమోదు చేయడంలో సహకరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట మెదక్ టౌన్ సీఐ మహేష్, ఎస్పి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# సమాచార హక్కు చట్టం-2005 పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

పటాన్చెరు, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

సమచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్,సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులంతా కలిసి ప్రతీ మండలంలో మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో,ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్,అప్పిలేట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) ల యొక్క సమాచారం వారి ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని , అన్ని సంస్థలల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆర్.టి.ఐ పెట్టుకున్న ప్రతీ పౌరుడికి కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో సరైన సమాచారం అందించాలని , ప్రజలకు ఆర్.టి.ఐ చట్టం పై అవగాహన కల్పించడానికి తగిన కార్యక్రమాలు చేపట్టాలని, సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయి లో అమలు అయ్యేలా సహకరించాలని కోరాము. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎక్సుగిటీవ్ మెంబర్ భారత కవి కనకాంబరం,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్దార్,సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ ,సంగారెడ్డి జిల్లా సెక్రటరీ బండి పురుషోత్తం , సంగారెడ్డి జిల్లా సెక్రటరీ మొహమ్మద్ షాదుల్,సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు తదితరలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధిపై గీతం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

పటాన్చెరు, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

నైపుణ్యాభివృద్ధి, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమకు సంసిద్ధత, ప్రపంచ ఉన్నత విద్యపై అవగాహనను విద్యార్థులలో పెంపొందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'జూన్ 2026 సెషన్ సిరీస్' పేరిట ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ విషయాన్ని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ శుక్రవారం విడుదల చేసి ఒక ప్రకటనలో వెల్లడించారు.విజయవంతమైన పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో గీతం విద్యార్థులను అనుసంధానించడంలో టీఎంసీజీ వేదిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పరస్పర సంభాషణల ద్వారా, విద్యార్థులు తరగతి గది అభ్యాసానికి తోడ్పడే ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని, ఇవి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయవంతమైన కెరీర్ల కోసం వారిని సిద్ధం చేస్తారని వివరించారు.'జూన్ 2026 సెషన్ సిరీస్'లో, ప్రముఖ పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు వర్ధమాన కెరీర్ అవకాశాలు, విదేశాలలో ఉన్నత విద్య, కృత్రిమ మేధస్సు (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్ మెంట్, డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను, నైపుణ్యాన్ని గీతం విద్యార్థులతో పంచుకుంటారని ఆమె పేర్కొన్నారు.ఇందులో భాగంగా, జూన్ 11న, 'సరిహద్దులకు ఆవల: అమెరికాలో కృత్రిమ మేధస్సు అధ్యయన ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి మాస్టర్స్ విద్యార్థిని శ్రీజ నల్లమోతు ప్రసంగిస్తారని తెలిపారు. జూన్ 12న, 'సరిహద్దులకు ఆవల: విదేశాలలో ఉన్నత విద్యకు మీ ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ పట్టభద్రుడు హార్దిక్ మల్లిచెట్టి ఉపన్యసిస్తారన్నారు. జూన్ 14న, 'ఉత్పత్తి సంబంధిత పాత్రలను' గ్లోబల్ డేటా పీఎల్సీ ప్రొడక్ట్ అనలిస్ట్ వంశిక సాయి బొత్స పరిచయం చేస్తారని వెల్లడించారు. జూన్ 15న, 'యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ కు ప్రయాణం' అనే అంశంపై అక్కడి రీసెర్చ్ అసిస్టెంట్ ఆకాంక్ష గోవిందరాజు వివరిస్తారన్నారు. జూన్ 21న, 'డేటా అనలిటిక్స్ భవిష్యత్తును నడిపించడం: కృత్రిమ మేధస్సు, నైపుణ్యాలు, కెరీర్' అనే అంశంపై ఎంఎస్డీ డేటా సైన్స్ మేనేజర్ సమీక్ష నిమ్జే ఉపన్యసిస్తారని తెలిపారు. జూన్ 23న, 'విదేశాలలో ఉన్నత విద్యలో చేరడానికి సరైన సమయాన్ని విశ్లేషించడం'పై నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థిని ఎన్.శ్రేయారెడ్డి సలహాలిస్తారన్నారు. జూన్ 26న, 'స్పష్టతతో, లక్ష్యంతో విదేశాలలో ఎలా చదువుకోవాలి' అనే అంశంపై పోలాండ్ లోని కోజ్మిన్స్కి విశ్వవిద్యాలయం మాస్టర్స్ విద్యార్థి సాయిరామ్ నాగేష్ మార్గదర్శనం చేస్తారని తెలియజేశారు.వీటి ముఖ్య ఉద్దేశం, విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలను అర్థం చేసుకోవడం, ప్రపంచవ్యాప్త విద్యావకాశాలను అన్వేషించడం, విదేశాలలో పనిచేస్తున్న, చదువుతున్న పూర్వ విద్యార్థుల నుంచి లోతైన అవగాహనను పొందడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో విజయవంతమైన వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో సహాయపడటమని డాక్టర్ రోజీనా వివరించారు.ఆయా సెషన్లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, వక్తలతో సంభాషించాలని, అలాగే తమ విద్య, వృత్తి జీవితాల గురించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని డాక్టర్ మాథ్యూ విద్యార్థులను ప్రోత్సహించారు. "విద్యార్థులు అనుసరించాలనుకుంటున్న మార్గంలో ఇప్పటికే విజయవంతంగా పయనించిన వ్యక్తుల నుంచి నేర్చుకోవడానికి ప్రతి సెషన్ ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఈరోజు తీసుకునే నిర్ణయాలే రేపటి అవకాశాలను తీర్చిదిద్దుతాయి" అని ఆమె అన్నారు. ఇప్పటివరకు టీఎంసీజీ వివిధ రంగాలలో 149 పుణ్యాభివృద్ధి సెషన్లను విజయవంతంగా నిర్వహించిందని, తద్వారా వందలాది విద్యార్థులకు మార్గదర్శనం, పరిశ్రమ అనుభవం, ఉన్నత విద్యపై అవగాహన కలిగినట్టు డాక్టర్ రోజీనా మాథ్యూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

GITAM
DEEMED TO BE UNIVERSITY



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

**పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి..**

**నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే..**

**పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..**

**ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం..**

**ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష..**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్చెరు, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఇటీవల శంకుస్థాపన చేసిన 75 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతి మున్సిపాలిటీలో చేపట్టిన 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల పరిధిలో 50 శాతం పనులు ప్రారంభమయ్యాయని.. మిగిలిన పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదని చైర్మన్ జనార్ధన్, కమిషనర్ నాగేందర్ తెలిపారు. టెండర్లు పొంది.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు అందరినీ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు.. తిరిగి టెండర్లు రీ కాల్ చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. గడ్డపోతారం పరిధిలో మొత్తం 15 పనులకు శంకుస్థాపన చేయగా.. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభమవుతాయని కమిషనర్ తాన్య తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు.ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 10 ఎకరాలు కేటాయించి.. బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మున్సిపల్ పరిధిలో పది కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని.. ఇందుకు సంబంధించి ఆయా మున్సిపల్ పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వారి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత, ప్రమీల, సుష్మ, కుమార్ గౌడ్, జనార్ధన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, కమిషనర్లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# రామచంద్రపురంలో తీవ్ర విద్యుత్ కోతలు

## విద్యుత్ అంతరాయంతో ప్రజల ఆగ్రహం

పటాన్చెరు, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం పట్టణంలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్ర విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండటంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నపాటి గాలి వీచినా, తేలికపాటి వర్షం పడినా విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మెట్రోపాలిటన్ ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న రామచంద్రపురం పట్టణంలో ఇలాంటి సమస్యలు తలెత్తడం ఆశ్చర్యకరమని వారు అంటున్నారు.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పటాన్‌చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ పటాన్‌చెరు డివిజనల్ ఇంజనీర్ భాస్కర్‌ను కలిసి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఆర్.సీ పురం, భారతీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉన్నాయని ఆయన వివరించారు.ప్రజలు నెలకు కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించడంతో పాటు డెవలప్మెంట్ చార్జీలు, ఇతర చార్జీలు కూడా భరిస్తున్నప్పటికీ, సరైన సేవలు అందడం లేదని విమర్శించారు.విద్యుత్ సరఫరా వ్యవస్థ 30 ఏళ్ల నాటి పాత విధానంలోనే కొనసాగుతుండటం వల్లే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఆధునికీకరణ లోపం కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఎదురవుతున్నాయని అన్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, రామచంద్రపురం పట్టణంలో విద్యుత్ వ్యవస్థను ఆధునికీకరించి నిరంతర సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.



# విద్యే మంచి భవిష్యత్తుకు పునాది

**- ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం**

**- బడి ఈడు పిల్లలంతా బడికే వెళ్లాలి**

**- 10 గ్రామాల పిల్లలతో భారీ ర్యాలీ, మానవహారం**

**- పిల్లలతో పని చేయించడం చట్టరీత్యా నేరం!**

ములకలపల్లి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా 10 గ్రామాలకు చెందిన చిల్డ్రన్స్ పార్లమెంట్ సభ్యులు, కౌమార బాలికలతో కలిసి ములకలపల్లి గ్రామంలో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో విద్యార్థులు, యువతులు మానవహారంగా ఏర్పడి, బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం కాన్వెంట్ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచులు కొర్సా చంద్రలేఖ, మడకం రవి, తుర్రం శ్రీనివాసరావులతో పాటు సబ్ ఇన్స్పెక్టర్ మధుప్రసాద్, భరోసా సిబ్బంది సంధ్యారాణి, రమాదేవి హాజరై మాట్లాడారు. ప్రతి చిన్నారికి పాఠశాలకు వెళ్లి చదువుకునే ప్రాథమిక హక్కు ఉంది. విద్యే రేపటి మంచి భవిష్యత్తుకు బలమైన పునాది. విద్య ద్వారానే జ్ఞానం, నైపుణ్యాలు పెంపొందుతాయి. పిల్లలు తమ కలలను నిజం చేసుకోవడానికి చదువు ఒక్కటే మార్గం. కాబట్టి ప్రతి ఒక్కరూ విద్య ప్రాముఖ్యతను గుర్తించి, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి. పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం. బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా బడిలోనే ఉండాలి. “బాల కార్మికత్వం లేని, విద్యతో వెలుగొందే సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లేలా ప్రోత్సహిద్దాం.” అని అతిథులు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ఉదయ, దీప్తి, బెనోసియ, రాజ్యం తో పాటు సంస్థ సిబ్బంది, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పెద్దమ్మ పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్టాపనకు ఎంపీ చామల రాక



మద్దూరు జూన్12, ప్రజా ప్రతిభ/జాకబ్,

మద్దూరు మండలంలో లద్నూరు గ్రామంలో జూన్ 26 న ముదిరాజుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మపెదిరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి భూవనగిరి పార్లమెంట్ సభ్యులు( ఎంపీ.) చామల కిరన్ కుమార్ రెడ్డి,జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి,,ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పీటీసీ గిరి కొండలరెడ్డి,లద్నూరు వాసి కొండ రాజులను గురువారం హైదరాబాద్ లోని వారినివాసంలో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దాసరిపద్మారెడ్డి,దండు సోమయ్యా,మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు,ముదిరాజ్ కుల పెద్ద పూల కనకయ్య,కుల సంఘం ధ్యక్షుడు బుసనమైన రాజు పాల్గొన్నారు .

# వడదెబ్బతో రైతు మృతి

టేకులపల్లి, జూన్ 12( ప్రజా ప్రతిభ ):



టేకులపల్లి మండల పరిధిలోని లచ్చ తండా గ్రామానికి చెందిన జాటోత్ భీమ్జీ (45) శుక్రవారం ఉదయం విషాదకర పరిస్థితుల్లో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల వివరాల ప్రకారం జాటోత్ భీమ్జీ తన వ్యవసాయ పొలంలో పత్తి గింజలు వేస్తుండగా తీవ్ర ఎండ కారణంగా వడదెబ్బ తగిలి ఒక్కసారిగా స్పృహ కోల్పోయారు. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు కుటుంబ పోషణ కోసం వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగించేవారని గ్రామస్థులు తెలిపారు.జాటోత్ భీమ్జీకి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతితో భార్య, పిల్లలు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. వడదెబ్బ కారణంగా జరిగిన ఈ ఘటన పట్ల గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు. అధికారులు బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడిగా వీరన్న

టేకులపల్లి,జూన్ 12( ప్రజా ప్రతిభ ):



తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా టేకులపల్లి మండల కేంద్రానికి చెందిన కడుదుల వీరన్న ఎన్నికయ్యారు.గురువారం మణుగూరు లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం 4వ మహాసభలో కడుదల వీరన్న జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నిక చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో నాకిచ్చిన పదవి బాధ్యతలను నిర్వర్తిస్తానని, గ్రామీణ స్థాయి నుండి వ్యవసాయ గ్రామీణ కార్మిక అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.

# పోలీస్ అభ్యర్థుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తా - పొదెం వీరయ్య




భద్రాచలం, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామకాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై ఉద్యోగాలకు 37 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అలాగే రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత నియామక ప్రక్రియల్లో జాప్యం, కోవిడ్ పరిస్థితుల కారణంగా అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని వారు వివరించారు. అందువల్ల తమ పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని పొదెం వీరయ్య హామీ ఇచ్చారు.

## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న బ్రిడ్జ్ లకు నిధులు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన ఎర్రుపాలెం గ్రామ సర్పంచ్ నంద్రు అశ్విని



**ఎర్రుపాలెం, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ ప్రణాళికల శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కృషితో ఎరుపాలెం మండలంలో పలు గ్రామాలకు ఆర్ అండ్ బి రోడ్లపై ఉన్న బ్రిడ్జిలకు 39 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకుగాను ఎర్రుపాలెం గ్రామ సర్పంచ్ నంద్రు అశ్విని హర్షం వ్యక్తం చేశాచేశార. ఎర్రుపాలెం -జమలాపురం ఆర్చి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 9 కోట్ల 40 లక్షలు, సకినివీడు వద్ద బ్రిడ్జి కు 3 కోట్ల 20 లక్షలు, ములుగుమాడు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 40 లక్షలు, వెంకటాపురం నుండి గట్ల గౌరారం వరకు (2) బ్రిడ్జిలకి 9కోట్ల 45 లక్షలు, నరసింహ పురం వద్ద ఎన్ ఎస్ పి కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణానికి 1 కోటి 65 లక్షలు, నరసింహపురం్ శీ రాజుపాలెం బ్రిడ్జ్ కు 2 కోట్ల 30 లక్షలు, మీనవోలు్ శీ తొండల గోపవరం బ్రిడ్జ్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షలు, భీమవరం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 4 కోట్ల 10 లక్షలు, ఎర్రుపాలెం మండలంలో ఆర్ అండ్ బి రోడ్లపై బ్రిడ్జిల నిర్మాణానికి 39 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి మండల కాంగ్రెస్ కమిటీ తరఫున, మండల ప్రజానీకం తరుపున ఎర్రుపాలెం గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్వని

## చిన్నకొర్రాజుల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట జూన్ 12, (ప్రజా ప్రతిభ):**

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పార్కలగండిలో ఘనంగా జరుగుతున్న చిన్నకొర్రాజుల స్వామి జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ ఉన్న గ్రామ పెద్దలను,యువకులను, కమిటీ సభ్యులను,భక్తులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమరం సుశీల ,మాజీ ఉప సర్పంచ్ రెడ్డిమల్ల నాగయ్య ,సున్నం నరేంద్ర ,కాక శివశంకర్ ప్రసాద్ ,కొమరం వెంకటేష్ ,పద్దం అశోక్ ,కొండ్రు రంగ , కారం ఎర్రబాబు ,కాకా వెంకటేష్ , దాట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### - విద్యుత్ శాఖ ఏఈ బి. నరేష్ కుమార్

**ములకలపల్లి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో అత్యవసర నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు మరియు విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా మండలం లో శనివారం ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మండల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి. నరేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మనవి విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు అంతరాయం లేని సేవల కోసమే ఈ తాత్కాలిక నిలిపివేత చేపడుతున్నామని, కావున మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనది.



# తాలిపేరు కాలువ, దుమ్ముగూడెం పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్ అంకిత్

### సాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

### నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### రోగులకు సత్వర చికిత్స, రైతులకు సమయానికి నీరు

### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**భద్రాచలం నియోజకవర్గం జూన్ 12 (ప్రజా ప్రతిభ )**

దుమ్ముగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువతో పాటు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి సరఫరా, వైద్య సేవల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా వీరభద్రపురం గ్రామం పరిధిలోని తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించిన కలెక్టర్, కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాళిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతుండగా, ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీల ద్వారా సుమారు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాలువలో పెరిగిన గడ్డి, చెత్త, పూడికను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, సేవల నిర్వహణను పరిశీలించారు. ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీకి అనుసరిస్తున్న విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔషధ నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించారు. పాముకాటు, తేలు కాటుకు గురైన రోగులకు అవసరమయ్యే అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం, అనుసరించే వైద్య ప్రోటోకాల్‌పై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ అశోక్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ జానీ, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# "రాజుపేట"లో పొంచి ఉన్న ప్రమాదం

### - సీసీ రోడ్డు మధ్యలో కరెంటు స్తంభం

### - రాజుపేట కాలనీలో అధికారుల నిర్లక్ష్యం

### - రూ.15 లక్షల వ్యయం.. అయినా తప్పని తిప్పలు

**ములకలపల్లి, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలోని రాజుపేట కాలనీలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారి.. అధికారుల సమన్వయ లోపం వల్ల ఇప్పుడు పాదాచారులకు, వాహనదారులకు శాపంగా మారింది. రాజుపేట కాలనీలో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టింది. అయితే, పనులు ప్రారంభించే ముందే రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాల్సి ఉండగా, కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు ఆ విషయాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. విద్యుత్ స్తంభాన్ని అలాగే ఉంచి, దాని చుట్టూ రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు.

రహదారికి సరిగ్గా మధ్యలో ఈ కరెంటు స్తంభం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో వెలుతురు సరిగ్గా లేకపోవడం వల్ల, వేగంగా వచ్చే వాహనదారులకు మధ్యలో ఉన్న స్తంభం కనిపించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని కాలనీవాసులు వాపోతున్నారు.

**- అధికారులు స్పందించాలి**

"లక్షలు ఖర్చు పెట్టి రోడ్డు వేసినా ఉపయోగం లేకుండా పోయింది. ప్రమాదం జరిగి ఎవరైనా ప్రాణాలు కోల్పోక ముందే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి. ఈ కరెంటు పోల్‌ను ఇక్కడి నుంచి వేరే చోటుకు మార్చాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# బ్రిడ్జి నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వం

### డైవర్షన్ రోడ్డును బంద్ చేసిన సర్పంచ్

### ప్రజల కష్టాలు తీర్చాల్సిన బ్రిడ్జి అధికారుల అలసత్వంతో ఇప్పుడు వారి ఇబ్బందులకు కారణంగా మారింది

### దీర్ఘ కాలంగా నిలిచిపోయిన నిర్మాణ పనులు

### స్పందించని అధికారులు, పట్టించుకోని కాంట్రాక్టర్

### నిర్లక్ష్యంతో రేమిడిచర్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

**ఎర్రుపాలెం, జూన్ 12 (ప్రజా ప్రతిభ):**

వర్షాకాలం మొదలవడంతో..ఇప్పుడు వారి ఇబ్బందులకు కారణంగా మారింది. దీర్ఘ కాలంగా నిలిచిపోయిన నిర్మాణ పనులు, స్పందించని అధికారులు, పట్టించుకోని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రేమిడిచర్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం మొదలవడంతో ప్రమాదాల భయం మరింత పెరగడంతో గ్రామ సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగి రోడ్డును మూసివేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామం వద్ద ఎర్రుపాలెం--జి.కొండూరు ఆర్అండ్‌బి రహదారిపై రేమిడిచర్ల, కొత్తపాలెం వద్ద రెండు బ్రిడ్జిల నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆమోదం తెలిపింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన ఈ పనులు గ్రామ ప్రజల్లో ఆశలు రేకెత్తించాయి. అయితే టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించినప్పటికీ నత్తనడకన కొనసాగించి, చివరకు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక పోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డుపైనే ప్రజలు నిత్యం ప్రయాణిస్తున్నారు. కానీ వర్షం పడిన ప్రతిసారి ఆ మార్గం బురదకూపంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. అనేకమార్లు ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాల బారిన పడ్డారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడం తరచూ జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో, ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో పెట్టుకుని రేమిడిచర్ల గ్రామ సర్పంచ్ కాపు వరప్రసాద్ శుక్రవారం కఠిన నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా మారిన డైవర్షన్ రోడ్డుకు అడ్డంగా ట్రెంచ్ తవ్వించి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో మండల కేంద్రానికి వెళ్లాల్సిన ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల్లో సుదూర ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం, విద్యార్థులు చదువుల కోసం, ఉద్యోగులు విధులకు వెళ్లేందుకు అదనపు సమయం, ఖర్చు భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదం జరిగాక స్పందిస్తారా లేక ముందే సమస్యను పరిష్కరిస్తారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# డెవలప్మెంట్ కమిటీపై
# అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మున్సిపాలిటీ నిధులతో గాని మున్సిపాలిటీ పనులలో కానీ డెవలప్మెంట్ కమిటీకి ఎటువంటి సంబంధమూ లేదు**

**డెవలప్మెంట్ కమిటీల జోక్యంతో కౌన్సిలర్లు నిర్లక్ష్యానికి గురవుతున్నారు అనేది అవాస్తవం**

**మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ లు**

మధిర, జూన్ 12 (ప్రజా ప్రతిభ):



మధిర పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల మేరకు సంవత్సరం క్రితం మధిర మున్సిపాలిటీ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, సామాజిక వేత్తలు, ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటుకు ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయడం, ప్రజలకు ఉపయోగపడే సూచనలు అందించడం మాత్రమే. ఈ కమిటీకి మున్సిపాలిటీ పరిపాలనలో గానీ, మున్సిపాలిటీ నిధుల తో కానీ ఎన్నికైన కౌన్సిలర్ల అధికారాల్లో గానీ ఎటువంటి జోక్యం లేదు. ప్రజల ఓట్లతో ఎన్నికైన కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవం ఇస్తున్నాయి. ప్రతి వార్డులో జరిగే అభివృద్ధి పనులు ఆయా కౌన్సిలర్ల సహకారంతోనే జరుగుతున్నాయి. కౌన్సిలర్ల హక్కులు, అధికారాలను తగ్గించే ఉద్దేశం ఎవరికీ లేదని స్పష్టం చేస్తున్నాం. కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రజల్లో అపోహలు సృష్టించి, మధిరలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాజకీయంగా ఇబ్బంది పడుతూ డెవలప్మెంట్ కమిటీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవానికి కమిటీ సభ్యులు ఎలాంటి అధికారాలు వినియోగించడం లేదు. వారు కేవలం అభివృద్ధి పనుల నాణ్యత, పురోగతిపై పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు సూచనలు అందిస్తున్నారు. మధిరలో రోడ్లు, డ్రైనేజీలు, వంతెనలు, సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పనులు చేపడుతున్న సమయంలో వాటిని స్వాగతించాల్సిన ప్రతిపక్షం, ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించడం బాధాకరం. కేవలం ప్రజల ప్రయోజనాల కోసం, అభివృద్ధి పనులు పారదర్శకంగా, నాణ్యతతో జరిగేలా చూడటమే డెవలప్మెంట్ కమిటీ పని అంతేతప్ప కౌన్సిలర్ల వ్యవస్థను నిర్వీర్యం చేయటం గాని మున్సిపాలిటీ నిధులతో గాని మున్సిపాలిటీ పనులలో కానీ డెవలప్మెంట్ కమిటీకి ఎటువంటి సంబంధమూ లేదు కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులను మాత్రమే వాళ్లు పరిశీలిస్తున్నారు తప్ప మున్సిపాలిటీలో కలగజేసుకోవడం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధనికుమార్ కౌన్సిలర్లు బాణావత్ వెంకటరమణ నాయక్, శ్రీపాల శెట్టి వెంకటరావు, ధారా నాగార్జున, బెజ్జం రాజు, షేక్ రషీదున్, వై.చారులత, నకరికంటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గాయత్రి హోమం

**-పూజా కార్యక్రమాలను నిర్వహించిన**

**పాఠశాల పాఠశాల కమిటీ సభ్యులు**

భూర్గంపహాడ్, జూన్ 12, ప్రజా ప్రతిభ;





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపహాడ్ మండల కేంద్రంలో శిశు మందిర్ పాఠశాలలో వేసవి సెలవులు తర్వాత పాఠశాలను తిరిగి తెరిచి, కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించే సందర్భంగా, మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి అనంతరం గాయత్రి హోమం నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసం, విజయవంతంగా కొనసాగాలని, జ్ఞానదాయిని శ్రీ సరస్వతీ మాత ఆశీస్సులు లభించాలని, ఆకాంక్షిస్తూ పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా 12-06-2026, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన, గాయత్రీ హోమం, శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం ను, గాయత్రి హోమంను పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, భవానీ దంపతులచే, పురోహితులు ఓరుగంటి సురేష్ కుమార్ వేద మంత్రాల నడుమ నిర్వహించారు. పాఠశాలకు, పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, కమిటీ వారికి, ఆచార్య బృందం కు, అందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ను నిర్వహించాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిగవల్లి రాజేశ్వరరావు (ఐటీసీ రిటైర్డ్ ఎంప్లాయీ), పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై. వెంకటేశ్వర్లు (బియంయస్), యలగల కామేశ్వరరావు, పాఠశాల కోశాధికారి పొదిలి హిమవంతు, గోవర్ధన్, ప్రమీల, ఓరుగంటి సురేష్ కుమార్, తాయారమ్మ, ప్రధాన ఆచార్యులు, ఆచార్య బృందం, అలాగే తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి: సీపీఎం

**పలు డిమాండ్లతో**

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

పాలకుర్తి, జూన్ 12

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కమిటీ నాయకులు సోమ సత్యం, ఎదునూరి మధర్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పినప్పటికీ, పాలకుర్తి నియోజకవర్గానికి ఆ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి చుట్టూ సుమారు 60 గ్రామాలు ఉండటంతో పాటు, భౌగోళికంగా మరియు రవాణా సౌకర్యాల పరంగా ఇది నియోజకవర్గ కేంద్రంగా ఉందని తెలిపారు. వేలాది మంది పేద, బహుజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఇక్కడే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. మారుమూల ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం వల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాలకుర్తి ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్న నాయకులు, ఇక్కడి విద్యార్థులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు ఇంటర్, డిగ్రీ కళాశాలలను కూడా పాలకుర్తిలో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. పాలకుర్తి ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు భరించలేని పేద కుటుంబాలకు ప్రభుత్వ విద్యాసంస్థలే ఆశ్రయమని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల కొమురయ్య, ఏనుగతల వెంకన్న, ఒగ్గుల కొమురయ్య, లకావత్ రాములు, సత్యనారాయణ, సురేష్, కుమార్, రామన్న, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల జాబితా సవరణలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలి

**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



భద్రాచలం, జూన్ 12(ప్రజా ప్రతిభ ):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ )కు అవగాహన కల్పించే సమావేశం భద్రాచలంలోని తెలంగాణ టూరిజం హరిత హోటల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, టీపీసీసీ సర్ సూపర్ ట్రైనర్ కోఆర్డినేటర్ గరిసెల సురేందర్ ముదిరాజ్ పాల్గొని బీఎల్ఏలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలపై బీఎల్ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, 179 మంది బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొర్రాజుల జాతర మహోత్సవంలో పాల్గొన్న తాటి





దమ్మపేట జూన్ 12,( ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం పార్కలగండి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న చిన్నకొర్రాజుల జాతర మహోత్సవాలలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నకొర్రాజుల వారి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, యువత కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి జాతర వేడుకల్లో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇటువంటి జాతరలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జాతర మహోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు, యువత కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమరం సుశీల ,కొమరం వెంకటేష్ ,కాక శివశంకర్ ప్రసాద్ , పద్దం అశోక్ ,సున్నం నరేంద్ర ,కొండ్రు రంగ కారం ఎర్రబాబు బైట వీరస్వామి కొండ్రు మహేష్ కొమరం శివరామకృష్ణ , దాట్ల వెంకటేష్ , పెనుబల్లి వంశీ , కుర్సం భద్రయ్య , కుంజా పొలబాబు , కుర్సం నాగబాబు , కుర్సం కాంతారావు తదితరులు పాల్గొన్నారు...

## జారిపోతున్న డ్రెస్‌లో జిలుగులు చిందించిన 'సిమ్రాన్ చౌదరి'

### - రెడ్ హాట్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న టాలీవుడ్ బ్యూటీ

**టాకీస్:** టాలీవుడ్ గ్లామర్ భామ సిమ్రాన్ చౌదరీ మరోసారి తన స్టైలిష్ లుక్స్‌తో అభిమానుల హృదయాలను దోచేసింది. తాజాగా రెడ్ కలర్ బాడీకాన్ మినీ డ్రెస్‌లో మెరిసిన ఈ అందాల తార, తన గ్లామర్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

శరీరాకృతికి పర్ఫెక్ట్‌గా సరిపోయే స్టైలిష్ ఔట్‌ఫిట్‌లో సిమ్రాన్ ఇచ్చిన పోజులు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా భుజం నుంచి జారిపోతున్నట్టుగా కనిపించే డ్రెస్ డిజైన్ ఆమె లుక్‌కు మరింత ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చింది. ఫ్యాషన్, ఫిట్‌నెస్, గ్లామర్ అన్నీ కలిసిన ఈ ఫోటోషూట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సిమ్రాన్, ఆ తర్వాత పలు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ, ట్రెండీ ఫోటోషూట్లతో అభిమానులను అలరిస్తోంది.

తాజా ఫోటోలు చూసిన అభిమానులు "రెడ్ హాట్ బ్యూటీ", "గ్లామర్ క్వీన్", "స్టన్నింగ్ లుక్స్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.



## ట్రెండీ లుక్‌లో జియా శంకర్ గ్లామర్ బ్లాస్ట్



### 'షుగర్ అండ్ స్పైస్' అంటూ మైండ్ బ్లాక్ పోజులు

**టాకీస్:** బోల్డ్ అండ్ క్యూట్ యాక్టింగ్‌తో సౌత్ టు నార్త్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ జియా శంకర్ సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ట్రెండీ ఫోటోషూట్ ఇప్పుడు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తోంది.

"షుగర్ అండ్ స్పైస్" అంటూ జియా పెట్టిన క్యాప్షన్, ఆమె చార్మింగ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

### గ్లామర్ ఓవర్ లోడెడ్.. అదిరిపోయిన స్టైలింగ్!

తాజా ఫోటోషూట్ కోసం జియా ఎంచుకున్న వెస్ట్రన్ అవుట్‌ఫిట్ అండ్ కలర్ కాంబినేషన్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంది:

**అవుట్‌ఫిట్ మ్యాజిక్:** లైట్ ఎల్లో కలర్ క్రాప్ టాప్, దానికి కాంబినేషన్‌గా ఆలివ్ గ్రీన్ కలర్ హై-వైస్టెడ్ మినీ ర్యాప్ స్కర్ట్ ధరించి తన పర్ఫెక్ట్ ఫిగర్‌ను ప్రదర్శించింది.

**ట్రెండీ టచ్:** దీనిపై సాఫ్ట్ పింక్ కలర్ లాంగ్ స్లీవ్ కార్డిగాన్ (త్రీ-పీస్ కో-ఆర్డ్ సెట్) వేసుకుని అల్ట్రా మోడ్రన్ లుక్‌లో మెరిసిపోయింది.

చాలా మందికి తెలియని విషయం ఏంటంటే, జియా శంకర్ కెరీర్ మన టాలీవుడ్‌తోనే మొదలైంది.

**కెరీర్ గ్రాఫ్:** 2013లో 'ఎంత అందంగా ఉన్నావే', ఆ తర్వాత 'హైదరాబాద్ లవ్ స్టోరీ' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

**నేషనల్ పాపులారిటీ:** హిందీ టెలివిజన్ సీరియల్స్, ఆపై 'బిగ్ బాస్' రియాలిటీ షోతో దేశవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ ఫ్యాన్స్‌ను సంపాదించుకుంది. 2022లో రితేష్ దేశ్‌ముఖ్ సరసన మరాఠీ బ్లాక్‌బస్టర్ 'వేద్'లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

**రీసెంట్ కోలీవుడ్ హిట్:** ఇటీవలే (ఈ ఏడాది మార్చిలో) అర్జున్ అశోకన్‌తో కలిసి ఆమె నటించిన తమిళ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'కాదల్ రీసెట్ రీపీట్' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకోవడంతో కోలీవుడ్‌లోనూ జియా క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. అటు వెండితెరపై వరుస హిట్లు కొడుతూ.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ బాణాలు విసురుతున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో దూసుకుపోవడం ఖాయంగా కనిపిస్తోంది.



## కిల్లర్ లుక్స్‌తో కుర్రకారుకు కునుకు లేకుండా చేసిన 'నిధి అగర్వాల్'

**ఒక్క ఫోటోషూట్‌తో నెట్టింట సెగలు రేపిన అందాల తార**

**టాకీస్:** టాలీవుడ్ అందాల తార నిధి అగర్వాల్ మరోసారి తన స్టైలిష్ అందాలతో అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. తాజాగా నిర్వహించిన ఫోటోషూట్‌లో నిధి కనిపించిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. నలుపు రంగు క్రాప్ టాప్, బూడిదరంగు మినీ స్కర్ట్, పొడవాటి స్టాకింగ్స్‌లో ఆమె ఇచ్చిన పోజులు అభిమానుల హృదయాలను దోచుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రాలు నెట్టింట వేగంగా వైరల్ అవుతున్నాయి.

### సాదాసీదా దుస్తులు.. అసాధారణ ఆకర్షణ

అందంగా కనిపించడానికి ఖరీదైన దుస్తులే అవసరం లేదని నిధి మరోసారి నిరూపించింది. సాధారణ వేషధారణలోనే తన ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తూ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంది. సొగసు, ఆకర్షణ, ఆత్మవిశ్వాసం కలగలిపిన ఆమె లుక్ ఇప్పుడు యువతలో హాట్ టాపిక్‌గా మారింది.

### చూపులతోనే మాయ చేసిన నిధి

నేలపై కూర్చొని కెమెరా వైపు ఆమె విసిరిన చూపులు ఈ ఫోటోషూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళ్లలోని భావ వ్యక్తీకరణ, ఆత్మవిశ్వాసంతో కూడిన హావభావాలు, అద్భుతమైన లైటింగ్ కలిసి ప్రతి చిత్రాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, తనలోని వ్యక్తిత్వాన్ని కూడా ఈ ఫోటోషూట్ ద్వారా నిధి చాటిచెప్పింది.

### ప్రశంసల జల్లు కురిపిస్తున్న అభిమానులు

తాజా చిత్రాలు బయటకు వచ్చిన వెంటనే అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "అద్భుతం", "అందాల రాశి", "ఫ్యాషన్ రాణి", "చూపులతోనే మత్తెక్కిస్తోంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. దీంతో ఈ చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి.

సినిమాల పరంగా కూడా నిధి అగర్వాల్ మంచి జోష్‌లో ఉంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ అందాల భామ, మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

మొత్తానికి... ఒకవైపు వెండితెరపై తన నటనతో మెప్పిస్తూనే, మరోవైపు స్టైలిష్ ఫోటోషూట్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ నిధి అగర్వాల్ తన క్రేజ్‌ను రోజురోజుకూ పెంచుకుంటోంది. తాజా చిత్రాలతో మరోసారి నెట్టింట సంచలనంగా మారిన ఈ అందాల తార అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు 'కేన్ మామ'

ప్రపంచ క్రికెట్‌లోనే 'జెంటల్‌మెన్'గా గుర్తింపు తెచ్చుకున్న న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ మధ్యలోనే ఆయన ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించి అభిమానులను షాక్‌కు గురిచేశారు. దాదాపు 16 ఏళ్ల పాటు సాగిన తన అద్భుతమైన అంతర్జాతీయ కెరీర్‌కు తక్షణమే ముగింపు పలుకుతున్నట్లు కేన్ స్పష్టం చేశారు. 35 ఏళ్ల వయసున్న కేన్ విలియమ్సన్ కివీస్ తరఫున 110 టెస్టులు, 175 వన్డేలు, 93 టీ20 మ్యాచ్‌లు ఆడారు. తన సుదీర్ఘ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 19 వేలకు పైగా పరుగులు సాధించిన కేన్, అందులో 48 సెంచరీలు, 6 డబుల్ సెంచరీలను నమోదు చేసి న్యూజిలాండ్ తరఫున ఆల్‌టైమ్ లీడింగ్ రన్-స్కోరర్‌గా నిలిచారు.

### నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానం..

దాదాపు ఎనిమిదేళ్ల పాటు (2016-24) న్యూజిలాండ్ జట్టుకు సారథ్యం వహించిన కేన్ విలియమ్సన్, కివీస్ క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఆయన కెప్టెన్సీలోనే న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండుసార్లు ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌కు చేరింది. అంతేకాకుండా, 2021లో భారత్‌ను ఓడించి తొలి ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకోవడంలో కేన్ కెప్టెన్సీ అత్యంత కీలక పాత్ర పోషించింది.

తన రిటైర్మెంట్ సందర్భంగా కేన్ మాట్లాడుతూ.. "ఆటకు వీడ్కోలు పలకడంపై గత కొన్ని రోజులుగా ఆలోచిస్తూనే ఉన్నా, ఇప్పుడు ఇదే సరైన సమయంగా భావిస్తున్నా. అంతర్జాతీయ క్రికెట్ పట్ల నాకు ఎప్పుడూ బలమైన తపన ఉండేది. న్యూజిలాండ్ తరఫున ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా సర్వశక్తులూ ఒడ్డాను. ఆ భావనే నన్ను గర్వపడేలా చేస్తోంది. ఇలాంటి గొప్ప జట్టుకు నాయకత్వం వహించడం నా అదృష్టం. నా మనసులో ఎప్పుడూ ఈ టీమ్‌కు ప్రత్యేక స్థానం ఉంటుంది" అని భావోద్వేగానికి కేన్ విలియమ్సన్ లోనయ్యారు.

తెలుగు ఫ్యాన్స్‌తో 'కేన్ మామ' విడదీయరాని బంధం!

కేన్ విలియమ్సన్ కేవలం న్యూజిలాండ్ ప్లేయర్‌గానే కాకుండా, తెలుగు క్రికెట్ అభిమానులకు అత్యంత ఆప్తుడిగా మారిపోయారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గతంలో సుదీర్ఘకాలం నాయకత్వం వహించిన ఆయన, తన క్లాస్ బ్యాటింగ్.. అద్భుతమైన ప్రవర్తనతో తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో 'కేన్ మామ' గా స్థిరపడిపోయారు. 2016లో సన్‌రైజర్స్ ఛాంపియన్‌గా అవతరించిన జట్టులో సభ్యుడిగా ఉన్న కేన్,



ఆ తర్వాత కెప్టెన్‌గా మారి జట్టును ఫైనల్స్ వరకు నడిపించారు.

ఐపీఎల్‌లో మొత్తం 79 మ్యాచ్‌లు ఆడిన ఆయన 2,128 పరుగులు చేశారు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా చిరునవ్వుతో, నిశ్శబ్దంగా ఉంటూ క్రీడాస్ఫూర్తిని చాటడం కేన్ ప్రత్యేకత. సమకాలీన క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీతో కేన్ విలియమ్సన్ కు అండర్-19 రోజుల నుంచే అత్యంత బలమైన స్నేహం ఉంది. మైదానంలో ప్రత్యర్థులైనా, మైదానం వెలుపల వారిద్దరూ చూపించే బంధం ఎందరికో ఆదర్శంగా నిలిచింది. అంతర్జాతీయ క్రికెట్ నుండి విలియమ్సన్ తప్పుకోవడంతో క్రికెట్ ప్రపంచం ఒక గొప్ప లెజెండ్‌ను మిస్ అవుతోంది.



## వన్డే వరల్డ్‌కప్ లక్ష్యంగా..

- భారత్ సన్నాహకాలు జూనేటి నుంచి అఫ్ఘాన్‌తో మూడు వన్డేల సిరీస్
- మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

**ధర్మశాల:** అఫ్ఘానిస్థాన్‌తో జరుగబోయే మొట్టమొదటి ద్వైపాక్షిక వన్డే సిర?సతో టీమిండియా తమ వరల్డ్‌కప్ సన్నాహకాలను ఆరంభించనుంది. శనివారం నుంచి ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు జరుగనున్నాయి. తొలి మ్యాచ్‌కు ధర్మశాల వేదిక కానుంది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఫిట్‌నట?సతో పాటు అతడి ఆటతీరు ఈ సిర?సలో కీలకం కానుంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. వచ్చే ఏడాది అక్టోబరులో జరిగే వన్డే ప్రపంచకప్ ఈ ఇద్దరు వెటరన్స్‌కు చివరిదనే అంచనాలో ఉన్నారు. ఈ మెగా ఈవెంట్‌కు ముందు జట్టు 25 మ్యాచ్‌లు ఆడనుంది. దీంతో ప్రయోగాలతో పాటు జట్టు కాంబినేషన్ ఎలా ఉండాలనే విషయమై టీమ్ మేనేజ్‌మెంట్‌కు తగినంత సమయం ఉండనుంది. అయితే గిల్ కెప్టెన్సీలో ఆడిన మూడు సిర?సల్లో జట్టు రెండింట్లో ఓడడం గమనార్హం. అటు అఫ్ఘాన్ ఏకైక టెస్టులో చిత్తుగా ఓడినా.. తామాడిన చివరి నాలుగు వన్డేల్లో గెలిచింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్, వెటరన్ నబీ రాకతో బలం పెరిగింది. శనివారం మధ్యాహ్నం చిరుజల్లులకు ఆస్కారం ఉండడంతో మ్యాచ్ ఆలస్యంగా ఆరంభమయ్యే అవకాశం ఉంది.

### విరాట్ స్థానంలో ఇషాన్?

గిల్, రోహిత్ ఓపెనర్లుగా రానుండగా.. విరాట్ లేకపోవడంతో వన్‌డౌన్‌లో ఇషాన్, జైస్వాల్ మధ్య పోటీ నెలకొంది. జైస్వాల్ కెరీర్‌లో నాలుగు వన్డేలు మాత్రమే ఆడగా వన్‌డౌన్‌లో ఒక్కసారి కూడా బరిలోకి దిగలేదు. ఇక నూతన టీ20 కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ నాలుగో నెంబర్‌లో బరిలోకి దిగనున్నాడు. మిడిలార్డర్‌లో రాహుల్, నితీశ్ కుమార్, సుందర్ అండగా ఉంటారు. హార్దిక్‌కు బ్యాక్‌పగా భావిస్తున్న నితీశ్ ఆల్‌రౌండ్‌షోపై అంచనాలున్నాయి. అర్ష్‌దీప్, ప్రసిద్ధ్‌లకు తోడు ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్‌లలో ఒకరు అరంగేట్రం చేయవచ్చు. బుమ్రా, సిరాజ్‌లకు విశ్రాంతినిచ్చిన విషయం తెలిసిందే.

### తుది జట్లు (అంచనా)

**భారత్:** గిల్ (కెప్టెన్), రోహిత్, ఇషాన్, శ్రేయాస్, రాహుల్, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్, ప్రిన్స్ యాదవ్/గుర్నూర్.

**అఫ్ఘానిస్థాన్:** జద్రాన్, గుర్బాజ్, అటల్, రహ్మత్ షా, హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), ఒమర్జాయ్, అలిఖిల్, నబీ, రషీద్ ఖాన్, సలీమ్, ఘజన్‌ఫర్, జియావుర్ రహ్మాన్.

## దిగ్గజ షూటర్ జస్పాల్ రాణా హఠాన్మరణం

### మను బాకర్ కోచ్‌గా ఖ్యాతి

**న్యూఢిల్లీ:** భారత క్రీడారంగంలో విషాదం చోటు చేసుకుంది. దిగ్గజ షూటర్ జస్పాల్ రాణా (49) మృతి చెందాడు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్‌కప్ పోటీలను ముగించుకుని భారత బృందం తిరిగి వస్తుండగా రాణా విమానంలోనే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢిల్లీకి చేరిన వెంటనే నేరుగా ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు గుండె రక్తనాళంలో అడ్డంకిని గుర్తించి స్టెంట్‌ను అమర్చారు. కొద్ది రోజుల తర్వాత మరో స్టెంట్ ప్రక్రియ కూడా చేపట్టాల్సి ఉంటుందని భావించారు. ఇక రాణా పరిస్థితి నిలకడగానే ఉందని మొదట వార్తలు వినిపించినా.. గురువారం రాత్రి జస్పాల్ తుది శ్వాస విడిచినట్టు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కలికేశ్ నారాయణ్ సింగ్‌దేవ్ తెలిపారు. అయితే ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్‌కప్ సమయంలోనే రాణాకు ఛాతీలో నొప్పి వచ్చిందని, కానీ దాన్ని అజీర్తి సమస్యగా భావించాడని సోదరుడు సుభాష్ రాణా పేర్కొన్నాడు. గతేడాది ఫిబ్రవరిలో జాతీయ కోచ్‌గా నియమితులైన రాణా.. 25మీ. పిస్టల్ విభాగంలో హై పెర్ఫార్మెన్స్ కోచ్‌గానూ బాధ్యతలు తీసుకున్నాడు.



### అథ్లెట్.. కోచ్‌గా

జస్పాల్ తన కెరీర్‌లో అత్యుత్తమ పిస్టల్ షూటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఉత్తరాఖండ్‌లో జన్మించిన తను 1994లో అంతర్జాతీయ పోటీల్లో అరంగేట్రం చేశాడు. మొదట 1994 హిరోషిమా ఆసియా గేమ్స్‌లో స్వర్ణం, కాంస్యం సాధించగా.. ఆ తర్వాత 2006 ఆసియా క్రీడల్లో మూడు స్వర్ణాలు, ఓ రజతంతో వార్తల్లో నిలిచాడు. ఇక కామన్వెల్త్ గేమ్స్‌లో 1994 నుంచి 2006 వరకు 9 స్వర్ణాలు, నాలుగు రజతాలు, రెండు కాంస్యాలతో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. 18 ఏళ్ల వయస్సులోనే అర్జున అవార్డు అందుకున్న రాణాకు మరో మూడేళ్లకు పద్మశ్రీ పురస్కారం కూడా లభించింది. ఇక షూటర్‌గా ఎదిగిన మనూ బాకర్ విజయాల వెనుక ఉన్నది జస్పాల్ కావడం విశేషం. అతడి శిక్షణలోనే 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను రెండు కాంస్యాలతో చరిత్ర సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం రాణాను 2020లో ప్రతిష్మాత్మక ద్రోణాచార్య అవార్డుతో గౌరవించింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341